RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 13 ఏప్రిల్ 2026 | వెల : 4/-

# విస్తరిస్తున్న ప్రచండ వేసవి



- ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది
- గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది
- కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది
- బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి

**హైదరాబాద్**

వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నాయి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కువ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ - మిగతా3లో




## దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

- సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ బెదిరిస్తోంది
- తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఉత్తర బంగాల్‌ను నిర్లక్ష్యం చేసి మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శ
- వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు

## బిల్లుకు మద్దతివ్వకుంటే చరిత్రహీనులు

- పార్లమెంటులో మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలి
- మహిళా రిజర్వేషన్ బిల్లుతో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకం
- మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిందే
- కేంద్ర మంత్రి బండి సంజయ్



## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత
- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా వ్యాఖ్యలు






## అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- అమర్‌నాథ్ వార్షిక యాత్ర వివరాలను వెల్లడించిన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్

# అటకెక్కిన 'రింగు'

- ఎన్‌హెచ్ఏఐ కీలక నిర్ణయం!
- ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి దక్కని ఆమోదం
- ఆర్థిక సంవత్సరం ముగిసిపోవటంతో ఇప్పట్లో అనుమతి కష్టమే
- టెండర్ల రద్దు యోచనలో ఎన్‌హెచ్ఏఐ




**హైదరాబాద్**

గేమ్ ఛేంజర్ అంటూ ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగురోడ్డు) విషయంలో అదిగో ఇదిగో అంటూ ఊరించి ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టును కేంద్రం అటకెక్కించింది. దాదాపు ఏడాది క్రితమే ప్రాజెక్టు కోసం టెండర్లు పిలిచిన కేంద్ర ప్రభుత్వం, 2025--26 ఆర్థిక సంవత్సరంలో దానికి ఆమోదం తెలపలేదు. ఆర్థిక సంవత్సరం ముగిసిపోవటంతో ఏకంగా ఆ టెండర్లనే రద్దు చేసుకునే దిశగా యోచిస్తోంది. కొత్త ఆర్థిక సంవత్సరం ఇప్పుడు మొదలైనందున, ఈ ఏడాది కాలం సమయం ఉంది. దీంతో ప్రాజెక్టును పక్కన పెట్టేసినట్టుగానే తెలుస్తోంది. ప్రస్తుతానికి టెండర్లు తెరిచే గడువును మరో రెండు నెలలకు పొడిగించింది. ఆ తర్వాత రద్దు చేసి నవంబరు నాటికి కొత్త టెండర్లు - మిగతా3లో

## వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తా

- బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ప్రతిపాదన ఉంది
- ఈ విషయంలో అధినేతదే తుది నిర్ణయం
- మంచిర్యాలలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్



**మంచిర్యాల**


వచ్చే ఏడాది ప్రజాసమస్యలపై పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, గత ఎన్నికల్లో సిట్టింగ్‌లను మార్చిన చాలా చోట్ల గెలిచామన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఇంట్లో మీడియాతో కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కవిత పార్టీ ఏర్పాటుపై స్పందిస్తూ.. ఏ ఇంట్లోనైనా కన్నవారిని ఎవరూ ఇబ్బంది పెట్టేలా ప్రవర్తించకూడదని, ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉందన్నారు. అయితే వ్యక్తిగత - మిగతా3లో



## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు

- అరుణాచల్‌ప్రదేశ్ అంశంలో చైనా తీరుపై భారత్ ఫైర్
- అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ మండిపాటు
- చైనా చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: కేంద్రం


## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది



- లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- మహిళా రిజర్వేషన్ చట్టంపై ప్రధాని మోదీ లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఎంపీలంతా ఏకం కావాలని పిలుపు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు బీజేపీ త్రీ లైన్ విప్

## మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

- రాజకీయ లబ్ధి కోసమే: ప్రధానికి ఖర్గే లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు ప్రభుత్వం తొందరపెడుతోందని ఆరోపణలు
- ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి లెటర్



# దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉత్తర బంగాల్ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదే క్రమంలో మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కనీస అవసరాలను విస్మరించి, బుజ్జగింపు రాజకీయాల్లో బిజీగా ఉందన్నారు. ఈశాన్య భారతాన్ని దేశాన్ని కలిపే వ్యూహాత్మకమైన సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' ముఠా బెదిరిస్తోందన్నారు. అలాంటి వారికి ఏవీజ తన బుజ్జగింపు రాజకీయాల కోసం వీధుల్లో నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇచ్చిందని ప్రధాని ఆరోపించారు. ఉత్తర బంగాల్ నగరమైన సిలిగుఢిలోని కవాఖాలి మైదానంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. ఈశాన్య ప్రాంతానికి ముఖద్వారంగా నిలిచే ఈ కారిడార్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

"దేశంలో ఒక 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ ఉంది. అది సిలిగుఢి కారిడార్‌ను దేశం నుంచి విడదీస్తామని బెదిరిస్తోంది. వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే ఏవీజ, అటువంటి వ్యక్తులకు వీధుల నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇస్తోంది. అదే ఏవీజ యొక్క నిజస్వరూపం. బీజేపీ దృష్టిలో సిలిగుఢి కారిడార్ అనేది దేశం, భద్రత, సమృద్ధికి సంబంధించిన ఒక కీలక మార్గం. ఈ ప్రాజెక్టు బంగాల్, సిక్కింలో రవాణా అనుసంధానాన్ని, వాణిజ్యాన్ని, పర్యాటకాన్ని



భారీగా పెంపొందిస్తుంది. అయితే, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు ఏవీజ అడ్డుపడుతోంది. ఉత్తర బంగాల్ పట్ల చూపుతున్న వివక్షకు ఏవీజ ప్రభుత్వ బడ్జెట్ ఒక నిదర్శనం. ఈ క్రూరమైన ప్రభుత్వం మదర్సాల కోసం సుమారు రూ. 6,000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కానీ ఉత్తర బంగాల్‌లోని ఇంత విశాలమైన ప్రాంతం అభివృద్ధికి మాత్రం తగినంత బడ్జెట్‌ను కేటాయించడం లేదు. ఏవీజ పగలు, రాత్రి తేడా లేకుండా తన సొంత ప్రత్యేక ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకోవడంలోనే నిమగ్నమై ఉంది. ఉత్తర బంగాల్‌లోని అనేక జిల్లాల్లో భారీ వర్షాల బీభత్సంతో అంతటా అల్లకల్లోలం నెలకొంది. ఆ సమయంలో ఈ ఏవీజ ప్రభుత్వం కోల్‌కతాలో సంబరాలు చేసుకుంటోంది. ఏవీజ అనేది ఉత్తర బంగాల్ వ్యతిరేక పార్టీ."

15 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కేంద్ర పథకాల అమలును అడ్డుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. దీని ఫలితంగా 25 శాతంలోపు పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. ఏవీజ గిరిజన, మహిళా, యువజన వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. ఈ క్రమంలోనే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన మోదీ, బంగాల్ రెట్టింపు వేగంతో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. బంగాల్ ప్రజల్లో తాను గమనిస్తున్న ఉత్సాహాన్ని బట్టి చూస్తే రాబోయే ఎన్నికల్లో ఏవీజ ఓటమి ఖాయమని తనకు నమ్మకం కలిగిందన్నారు.

"బంగాల్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించాను. అక్కడ యువత, తల్లులు, సోదరీమణులు, వృద్ధులు, గ్రామస్థుల్లో నేను చూసిన ఉత్సాహం, శక్తి, ఆవేశం నిజంగా అద్భుతం. ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని, మైళ్లు తరబడి నడిచి అక్కడికి వచ్చారు. బంగాల్ ఇప్పుడు మార్పు కోసం దృఢంగా నిశ్చయించుకుంది. ఈసారి ఏవీజ అధికారం కోల్పోవడం ఖాయం. మే 4వ తేదీ తర్వాత, బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అప్పుడు గత 15 ఏళ్లలో గడిపిన ప్రతి క్షణానికి మీరు లెక్క చెప్పాల్సి ఉంటుంది. ప్రతి పైసాకు మీరు జవాబుదారీగా ఉండాలి." అని ప్రధాని మోదీ అన్నారు. బంగాల్?లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికల జరగనున్నాయి. ఏప్రిల్ 23న మొదటి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ జరగనుంది. కాగా, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

దక్షిణ కశ్మీర్‌లోని పవిత్ర హిందూ క్షేత్రం అమర్‌నాథ్ యాత్ర 2026కు సంబంధించి తేదీలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ఏడాది యాత్ర జులై 3 నుంచి ప్రారంభమై, మొత్తం 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా ముగియనుంది. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆయన శ్రీ అమర్‌నాథ్‌జీ శ్రైన్ బోర్డు (ఎస్ఏఎస్బీ) చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

**ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా**

యాత్ర ప్రారంభానికి ముందు జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా జూన్ 29న తొలి పూజ (ప్రథమ పూజ) నిర్వహించనున్నారు. ఈ పూజతో యాత్రకు శుభారంభం అవుతుంది. ప్రతీ ఏడాది లాగే ఈసారి కూడా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. యాత్రలో పాల్గొనాలనుకునే భక్తుల కోసం ఏప్రిల్ 15 నుంచి ముందస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.

**ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 550కి పైగా బ్యాంక్ శాఖల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఈ ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్నాయి. అదేవిధంగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. యాత్రలో పాల్గొనే భక్తులకు వయోపరిమితులు కూడా విధించారు. 13 సంవత్సరాల లోపు పిల్లలు, 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు యాత్రలో పాల్గొనే అనుమతి లేదు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అమర్‌నాథ్ యాత్ర రెండు ప్రధాన మార్గాల ద్వారా కొనసాగుతుంది. అనంతనాగ్ జిల్లాలోని నున్వాన్--పహల్గాం మార్గం సంప్రదాయ మార్గంగా పరిగణించబడుతుంది. ఇది సుమారు 48 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంటుంది. మరోవైపు గందర్‌బల్ జిల్లాలోని బాల్టాల్ మార్గం సుమారు 14 కిలోమీటర్ల మాత్రమే ఉన్నప్పటికీ, ఇది కొంచెం కఠినమైన మార్గంగా భావిస్తారు.



భక్తులు తమ సామర్థ్యాన్ని బట్టి ఈ రెండు మార్గాల్లో ఏదైనా ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

యాత్రను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్య సదుపాయాలు, రవాణా, నివాస ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత కొన్నేళ్లుగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) ద్వారా పహల్గాం, బాల్టాల్ మార్గాలను మెరుగుపరిచారు. రహదారులను విస్తరించి, పక్కాగా నిర్మించడం వల్ల యాత్రికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారింది. ఈసారి యాత్రలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. శ్రీనగర్, జమ్మూ ప్రాంతాల్లో బాబా బర్ఫానిగా ప్రసిద్ధి చెందిన అమర్‌నాథ్ స్వామికి అంకితంగా లేజర్, సౌండ్ షోలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా జమ్మూ-కాశ్మీర్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక భక్తుల భద్రత కోసం బీమా పరిమితిని కూడా పెంచారు. యాత్రికులు, సేవా సిబ్బంది, అధికారులు, పూజారులు, తాత్కాలిక కార్మికులకు ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఇది యాత్రలో పాల్గొనే వారందరికీ అదనపు భరోసా కల్పించనుంది.

ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు పాల్గొనే అమర్‌నాథ్ యాత్ర దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక యాత్రలలో ఒకటిగా గుర్తింపు పొందింది. 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడం కోసం భక్తులు కష్టసాధ్యమైన ప్రయాణాన్ని చేపడతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన యాత్ర అనుభవాన్ని అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏప్రిల్ 15 నుంచి ప్రారంభమయ్యే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొని, ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు భక్తులకు సూచిస్తున్నారు.

# మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు చేయడానికి మోదీ సర్కార్ యత్నిస్తోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు కేంద్రం తొందరపెడుతోందన్న భావనను బలపరుస్తోందని విమర్శించారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఖర్గే లేఖ రాశారు. "ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన మీ ( మోదీ) లేఖ నాకు అందింది. నారీ శక్తి వందన్ అధినియం-2023ని పార్లమెంట్ 2023 సెప్టెంబర్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కీలకమైన చట్టం తక్షణమే అమలులోకి రావాలని నేను అప్పుడే డిమాండ్ చేశాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయడానికి విస్తృత ఏకాభిప్రాయం ఉందని మీరు (మోదీ) లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ దాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదు. " అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోదీ ఇటీవలే లేఖ రాశారు. ఆ లేఖకు తాజాగా ఖర్గే బదులిచ్చారు. "నారీ శక్తి వందన్ అధినియం పార్లమెంట్‌లో ఆమోదం పొంది 30 నెలలు గడిచింది. ఇప్పుడు మమ్మల్ని పరిగణలోకి తీసుకోకుండానే ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ఎటువంటి వివరాలను వెల్లడించకుండానే, మళ్లీ మా సహకారాన్ని కోరుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలకు



సంబంధించిన వివరాలు లేకుండా ఈ చరిత్రాత్మక చట్టంపై ఎటువంటి ప్రయోజనకరమైన చర్చ జరపడం అసాధ్యం. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపిందని మోదీ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇదంతా అబద్ధం. ఎందుకంటే బంగాల్ ఎన్నికలు 2026 ఏప్రిల్ 29న ముగుస్తాయి. అవి ముగిసిన తర్వాత ప్రతిపాదిత రాజ్యాంగ సవరణలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వాన్ని కోరాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్లమెంట్ స్పెషల్ సెషన్ ఏర్పాటు చేయడాన్ని మహిళలకు నిజమైన సాధికారత కల్పించడం కంటే రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం చట్టం అమలును తొందరపెడుతోందన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది"

**'అన్ని పార్టీలు, రాష్ట్రాలకు తమ గొంతుకను వినిపించే ఛాన్స్ ఇవ్వాలి'**

నోట్ల రద్దు, జీఎస్టీ, జనాభా లెక్కలు, ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు, పన్నులు వంటి ప్రజా ప్రాముఖ్యత గల విషయాలలో ప్రభుత్వ గత పనితీరు ఏమాత్రం నమ్మకాన్ని కలిగించడం లేదని ఖర్గే ఆరోపించారు. ప్రణాళికలో ఉన్న రాజ్యాంగ సవరణలు కేంద్రం, రాష్ట్రాలు రెండింటినీ ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంత చిన్న సవరణ అయినా సరే అన్ని పార్టీలు, రాష్ట్రాలు తమ వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక సమావేశం దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అందరినీ కలుపుకొని ముందుకు సాగడానికి ఉద్దేశించినదని మోదీ లేఖలో పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. అయితే నారీ శక్తి వందన్ అధినియమ్- 2023 సవరణతో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించడానికి ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాను సూచిస్తున్నానని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం పేరుతో నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం ఆరోపించింది. అంతేకాకుండా ఆ చట్టానికి అనుసంధానంగా ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని మండిపడింది. దీనివల్ల తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని విమర్శించింది.

'విపక్షాల అభ్యర్థనను ఖర్గే లేఖలో పునరుద్ఘాటించారు'

మరోవైపు, ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్. తమిళనాడు, బంగాల్‌లలో ఎన్నికల ప్రచారం మధ్యలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాశారని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల అభ్యర్థనను ఖర్గే పునరుద్ఘాటించారని రమేశ్ తన పోస్ట్‌లో వెల్లడించారు.

## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు



అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ తీవ్రంగా మండిపడింది. చైనా చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. భారత భూభాగంలోని ప్రాంతాలకు కల్పిత పేర్లు పెట్టడం ద్వారా చైనా సృష్టిస్తున్న అబద్ధపు కథనాలు ఏమాత్రం చెల్లవని పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులోనూ భారత్‌లో భాగంగానే ఉంటుందని చెప్పారు. పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఈ చర్యలు అడ్డంకిగా మారుతున్నాయని జైస్వాల్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు భారత్-చైనా సంబంధాల్లో ప్రతికూలతను నింపుతాయని పేర్కొన్నారు. పరస్పర అవగాహనను పెంపొందించుకునే ప్రయత్నాలను దెబ్బతీసే పనులకు చైనా స్వస్తి పలకాలని రణధీర్ జైశ్వాల్ హితవు పలికారు. ఇదిలా ఉండగా, ఇండియా-చైనా సంబంధాలు 2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ ఘటనల అనంతరం ఇరు దేశాలు సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇరు పక్షాలు అనేక చర్యలు చేపట్టాయి. అయితే ఈ తరహా పరిణామాలు మళ్లీ ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ తన హక్కు ఉందని చైనా వాదిస్తోంది. ఈ ప్రాంతాన్ని జాంగ్నాన్‌గా పిలుస్తోంది. కానీ భారత్ మాత్రం ఈ వాదనలను పూర్తిగా తిరస్కరిస్తోంది.

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ సభ్యత్వాన్ని స్వీకరించి, శాసన మండలికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో బీజేపీ, జేడీయూ నాయకులు ఆయనతో క్రమం తప్పకుండా సమావేశమవుతూ, భవిష్యత్ వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా పేర్కొన్నారు. అయితే ఆ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఆదివారం, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను కలిసిన అనంతరం సంజయ్ ఝా విలేకరులతో మాట్లాడారు. "బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా, నీతీశ్ ముఖ్యమంత్రి త్వరలో పదవి నుంచి వైదొలుగుతారని భావిస్తున్నాం. ఈ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని నేను భావిస్తున్నా" అయితే, సంజయ్ ఝా వెంట ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, జేడీయూ సీనియర్ నేత, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ చౌదరి విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సిఫార్సు మేరకు ఎన్?డీఏ శాసనసభ్యులు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని తెలిపారు. "కొత్త ప్రభుత్వం ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఈ విషయాల్లో వారికి ఒక నిర్దిష్ట ప్రక్రియ ఉంటుంది. వారు తమ ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత, తదుపరి చర్యలు జరుగుతాయి. బిహార్‌లో మొదటి సారిగా బీజేపీ ముఖ్యమంత్రి పదవిని పొందేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ అభ్యర్థిని మాత్రం కేంద్ర నాయకత్వమే ఎంపిక చేస్తుంది. అనంతరం ఎన్‌డీఏ శాసనసభ పక్షం ఆ పేరును ఆమోదిస్తుంది" అని విజయ్ కుమార్ చౌధరీ పేర్కొన్నారు.

**బిహార్ తదుపరి సీఎం ఎవరు**

ఇదిలా ఉండగా, బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. చాలా కాలంగా సీఎం పదవిలో కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లడంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. దీంతో బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పదవి ఎవరు చేపడతారనే విషయం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్, ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే, ఉప ముఖ్యమంత్రిగా నీతీశ్? కుమారుడు, నిశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఉప ముఖ్యమంత్రిగా నిశాంత్ కుమార్!**

ఇటీవల నీతీశ్? కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్?? కూడా జేడీయూ పార్టీలో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నానని పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని, దానిని తాను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. అయితే, ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్, నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇక తదుపరి బిహార్? ముఖ్యమంత్రి ఎవరనేది వేచి చూడాలి.

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని నిజమైన స్ఫూర్తితో అమలుచేసే సమయం వచ్చిందంటూ లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ లేఖ రాశారు. 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ కోటా అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం)తో ముడిపడిన సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా ఏకం కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. విస్తృతమైన చర్చల తర్వాతే ఈ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ**

"2029 నుంచి మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తే భారత ప్రజాస్వామిక సంస్థలకు కొత్త బలం లభిస్తుంది. వాటిపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. ప్రభుత్వాల పాలనలో ప్రజా భాగస్వామ్యం, ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది. దీనిపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ మొదలుకానుంది. ఇందులో అన్ని పార్టీల ఎంపీలు భాగం కావాలి. కలిసికట్టుగా ముందుకు సాగేందుకు, అందరినీ మనతో కలుపుకు పోయేందుకు పార్లమెంటులో ఏకం అవుదాం. ఈ స్ఫూర్తితోనే నేను మీకు ఈ లేఖను రాస్తున్నాను. ఇప్పటికే మనమంతా అన్ని రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని చూస్తున్నాం. మహిళలు శ్రమ, నిబద్ధతలతో తమ సామర్థ్యాలను చాటుకుంటున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అనే అంశం చాలా దశాబ్దాల పాటు చర్చలకే పరిమితమైంది. కానీ మేం 2023లోనే దానిపై చట్టం చేశాం. ఆ చట్టం ఆమోదాన్ని పొందిన రోజు, భారత దేశ పార్లమెంటరీ ప్రస్థానంలో స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలిచిపోతుంది. యావత్ ప్రపంచం ఆ ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది. దేశ జనాభాలో సగం ఉన్న మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మా ప్రభుత్వమే ముందడుగు వేసింది. ఇప్పుడు త్వరితగతిన ఆ చట్టాన్ని అమల్లోకి తేవడంపై ఫోకస్ పెట్టాం. దీనితో ముడిపడిన రాజ్యాంగ వ్యవహారాలపై ఇప్పటికే నిపుణులు, రాజకీయ నేతలతో చర్చించాం. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలి. చారిత్రక మార్పుకు నాంది పలకాలి" అని లేఖలో లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు తరలిరావాలి...

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ



మరిపెడ,ఏప్రిల్12సూర్యరేఖ): బహుజనల బంధువులు,అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలను ఐక్యం చేసి వారి హక్కుల కొరకు చివరి వరకు పోరాడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలు ఈ నెల 13న విస్సంపల్లి గ్రామంలో ఘనంగా ఆవిష్కరణకు సామాజిక ఉద్యమకారులు,ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ పిలుపునిచ్చారు.ఆదివారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో విగ్ర ఆవిష్కరణ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకారులకు అంబేద్కర్ యువజన సంఘం,కెవిపిఎస్,ఎమ్మార్పీఎస్ సామాజిక సంఘాలకు ఆహ్వాన పత్రాలను ఆయన అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మనిషిని మనిషిగా చూడని ఈ సమాజంలో మనుషులను పశువులుగా మార్చేస్తున్న మనువాదం సమాజంలో నిచ్చెన మెట్ల కులతత్వాల స్వార్థప్రయోజనాలను బద్దలు కొట్టడానికి విగ్రహ ఆవిష్కరణలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.బాబా సాహెబ్ అంబేద్కర్,మహాత్మ జ్యోతిరావు పూలే కలలుగన్న లక్ష్యాలను నేటి పాలకులు నిర్వీర్యం చేస్తూ సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న నేపథ్యంలో ఈ విగ్రహావిష్కరణలకు ప్రాధాన్యత సంతరించుకుందని రమేష్ వెల్లడించారు.విగ్రహాల ఆవిష్కరణకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,ఎస్పీ శబరీష్,టికెట్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్ట్ చంద్రకుమార్,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగలు విగ్రహాలను ఆవిష్కరిస్తారన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యే,ఎంపీ,పాల్గొంటారని,కావున సామాజిక ఉద్యమకారులు ప్రజలు పూలే,అంబేద్కర్ అభిమానులు భారీ స్థాయిలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ నవీన్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జినక ప్రమోద్,వయోవృద్ధుల సంఘం నాయకులు తీగల బిక్షం తదితరులు ఉన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం..





డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి

మంచిర్యాల,ఏప్రిల్12(సూర్యరేఖ) ప్రజల రక్షణ,సమస్యల పరిష్కారం,భద్రత కొరకు పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని మల్టీ జోన్-1ఐ.జి.చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్,బెల్లంపల్లి ఎ.సి.పి.కిరణ్ కుమార్,ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ...ప్రజల రక్షణకు,భద్రతకు, సమస్యల పరిష్కారానికి,శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని,ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని,ప్రజారక్షణలో సాంకేతికతను వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరై డ్రైవర్లకు కళ్ళజోళ్ళు అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ...రాష్ట్రంలో సామాన్యుడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చట్టం ఒకటేనని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించవలసిందేనని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.రహదారి సౌకర్యాలు పెరుగుతున్నాయని,తదనగుణంగా వాహనాల వినియోగం పెరుగుతుందని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు.ఒక రహదారి ప్రమాదం ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డుపై పడేస్తుందని,రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. గతంలో కంటే వాహనాల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు వాహనాలను మరింత జాగ్రత్తగా నడపవలసిన అవసరం ఉందని తెలిపారు.పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు.అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. వాహనాలు రహదారికి ఎడమవైపు నుండి వెళ్లాలని,ఎట్టి పరిస్థితులలో ముందు వెళ్తున్న వాహనాలను ఎడమవైపు నుండి ఓవర్ టేక్ చేయకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. తదనంతరం రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు భీమా చెక్కులు అందజేశారు.పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని దుర్గామాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు రామగుండంలోని జ్యోతి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో భార్య ఆత్మహత్య



రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(సూర్యరేఖ) కుటుంబ కలహాలతో గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...శ్రీనివాస్,పల్లవి (20)లు ప్రేమించుకుని రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. మహబూబ్ నగర్ నుంచి బతుకుతెరువు కోసం వలస వచ్చి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్డెన్ హైట్స్ లో నివాసం ఉంటూ దినసరికి కూలీలుగా పనిచేస్తున్నారు.వివాహం చేసుకున్న అనంతరం ఒక సంవత్సరం పాటు భర్త భార్యతో బాగానే ఉన్నాడు. ఈమధ్య తరచూ భార్య పల్లవితో ప్రతి చిన్న విషయానికి భర్త శ్రీనివాస్ గొడవలు పడుతున్నాడు. పల్లవి తన బాధను తల్లిదండ్రులకు చెప్పుకోకుండా ఫోన్లో సైతం మాట్లాడించకుండ టార్చర్ చేస్తున్నాడు. దీంతో మనస్థాపం చెందిన పల్లవి ఆదివారం ఉదయం ఇంట్లోని ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.తమ బిడ్డ ఆత్మహత్యకు భర్త శ్రీనివాస్ కారణమని పల్లవి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డెకరేషన్ సామగ్రి గోదాంలో అగ్ని ప్రమాదం..





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్‌లోని శివరాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.అలంకరణ సామాగ్రిని నిల్వ ఉంచే గిడ్డంగిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.భారీ మంటలు చెలరేగడంతో పాటు,దట్టమైన పొగ కమ్ముకోవడంతో సమీపంలోని స్థానికులు తీవ్ర భయాందోళన గురయ్యారు.వెంటనే స్థానికులు పోలీసులకు,అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు.అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని గంట వ్యవధిలోనే మంటలను అదుపులోకి తెచ్చారు.వేసవి ప్రారంభమైనందున అగ్నిమాపక భద్రతా అధికారులు పౌరులను భద్రతా నిబంధనలను పాటించాలని హెచ్చరించినప్పటికీ, ఇక్కడ ఆ నిబంధనలను పాటించడంలో నిర్లక్ష్యం కనబడినట్లు అధికారులు వెల్లడించారు.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆస్తినష్టం భారీగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## ఆడ బిడ్డకు కానుక అందించిన సర్పంచ్ దంపతులు..




**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని మామిడి గట్టు గ్రామంలో ఆదివారం ఓ వివాహ వేడుకలో హృద్యమైన ఘటన చోటుచేసుకుంది.గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య--సతీష్ దంపతులు,తమ ఎన్నికల సమయంలో ఇచ్చిన "సూపర్ సిక్స్"హామీలలో భాగంగా,ఆడ బిడ్డకు ప్రోత్సాహంగా ప్రత్యేక కానుక అందజేశారు.గ్రామానికి చెందిన రామాటెంకీ చంద్రయ్య--రాజేశ్వరి దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు,ఆడ బిడ్డ కానుకగా రూ.5,016 నగదు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో ఆడ పిల్లల పట్ల గౌరవం,ప్రోత్సాహం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సర్పంచ్ దంపతుల ఈ చర్యకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.ఆడబిడ్డలను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్,మాజీ ఎంపీ మాలోత్ కవిత



**మరిపెడ,ఏప్రిల్12(సూర్యరేఖ)** మరిపెడ మండలంలో జరిగిన శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్,మాజీ ఎంపీ మాలోత్ కవిత హాజరయ్యారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బోడ అమృతండాకు చెందిన గుగులోత్ వీరన్న భారతి దంపతుల కుమార్తె సాయిప్రియ వెడ్స్ పవన్ కుమార్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పానుగోతు వెంకన్న,కౌన్సిలర్ బోడ భాస్కర్,బోడరెడ్డి,జాటోత్ బాలాజీ,సర్పంచ్ అయూబ్ పాషా,కేలోత్ వస్రం, అజ్మీర రెడ్డి,లూనావత్ వెంకన్న,రామోజీ, మున్సిపాలిటీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మరిపెడ మండలం త్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ లూనావత్ వీరమల్లు కుమార్తె అనూష,కబడ్డి క్రీడాకారుడు గన్ మెన్ ధర్మంసోత్ హోలీ తనయుడు దినేష్,ల నిశ్చితార్థ వేడుకకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత హాజరై కాబోయే నూతన

# తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల షేక్ పేట్(సీఓఈ)లో బెల్లంపల్లి విద్యార్థి ప్రతిభకు ప్రతిష్టాత్మక గుర్తింపు..



TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD
Intermediate Public Examination, MARCH-2026, Second Year (General)
(REGULAR)
Memorandum of Marks

REGD NUMBER : 2658215101
NAME : PRATHAM PANDAY
FATHER'S NAME : MANOJ KUMAR PANDAY
MOTHER'S NAME : SARITHA PANDAY
DIST/COLLEGE CODE : 58/ 58021 CAT : 1 COM : 10
GENDER : MALE MEDIUM : English PH CODE: -
(BID: G255802050)

| | | PART-I | | PART-II | PART-III | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| YEAR | SUBJECT | ENGLISH THEORY | ENGLISH PRACTICAL | TELUGU | MATHEMATICS A | MATHEMATICS B | PHYSICS | CHEMISTRY |
| 1st YEAR | Max Marks | 80 | 20 | 100 | 75 | 75 | 60 | 60 |
| | Marks Secured | 75* P | 20* P | 99* P | 75* P | 75* P | 59* P | 60* P |
| 2nd YEAR | Max Marks | 80 | 20 | 100 | 75 | 75 | 60 | 60 |
| | Marks Secured | 77 P | 20 P | 99 P | 73 P | 73 P | 60 P | 59 P |
| PRACTICALS | Max Marks | | | | | | 30 | 30 |
| | Marks Secured | | | | | | 29 P | 30 P |

GRAND TOTAL: 983 GRAND TOTAL : (in words) *NINE**EIGHT***THREE*

Env. Edu : Qualified
Eth. Edu : NA

RESULT: A GRADE DATE: 12-04-2026

NOTE:
A GRADE >=75%
B GRADE >=60% AND <75%
C GRADE >=50% AND <60%
D GRADE >=35% AND <50%

CONTROLLER OF EXAMINATIONS

NOTE: This is computer generated memorandum of marks



బెల్లంపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ) బెల్లంపల్లి విద్య అంటే కేవలం మార్కులు కాదు,కృషి,పట్టుదల,లక్ష్యసాధనకు నిదర్శనం కూడా అనే విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ బెల్లంపల్లి పట్టణానికి చెందిన విద్యార్థి ప్రథమ్ పాండే అద్భుత ప్రతిభ కనబరిచాడు.హైదరాబాద్‌లోని తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల(సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్-సీఓఈ),షేక్ పేట్‌లో విద్యాభ్యాసం చేస్తున్న ఆయన,ఆదివారం తెలంగాణా స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొత్తం 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు.ఈ అద్భుత ఫలితంతో ప్రథమ్ పాండే తన కుటుంబానికి మాత్రమే కాకుండా బెల్లంపల్లి ప్రాంతానికి కూడా గర్వకారణంగా నిలిచాడు. క్రమశిక్షణ,కఠిన శ్రమ,సమయపాలనతో చదువుకున్న ఫలితంగా ఈ విజయాన్ని అందుకున్నానని ఆయన పేర్కొన్నాడు.తన విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకపాత్ర పోషించాయని తెలిపారు.ఈ సందర్భంగా ప్రథమ్ పాండేను స్థానిక ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,స్నేహితులు అభినందించారు.భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, ఇతర విద్యార్థులు కూడా వీరిని చూసి స్ఫూర్తి పొందాలని పేర్కొన్నారు.ప్రథమ్ పాండే సాధించిన ఈ విజయంతో బెల్లంపల్లి ప్రాంతంలో ఆనందం వెల్లివిరిసింది.ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో చలో బస్తీబాట





**అధ్యక్షులు మారినేని ఫణీంద్ర శంఖం పూరించి బస్తీబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి సీనియర్ నాయకులు బలవంతా చారి**

ఉప్పల్,ఏప్రిల్12(సూర్యరేఖ) భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్యాలయంలో ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర బిజెపి సీనియర్ నాయకులు బలవంత చారికి శంఖం అందజేసి బస్తీబాట కార్యక్రమానికి శంఖారావం పూరించారు. మొట్టమొదటిసారిగా డివిజన్లో చేపట్టిన బస్తీబాట కార్యక్రమానికి బలవంత చారి శంఖారావం ఊది ప్రారంభించారు.తదుపరి గాంధీనగర్ లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ నివాసుల్ని కలిసి అక్కడ సదుపాయాలు,కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల వైఫల్యం గురించి వివరిస్తూ బస్తీబాట కార్యక్రమం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో షామీర్పేట్ ధర్మారెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్,నామా శ్రవణ్,ఆకుల రిషికేష్,మద్దెల పద్మ,ఆడెపు రమేష్,అనంతు అచ్యుతరావు,యువ నాయకులు వెంకట్ సాయిముదిరాజ్,నవీన్ రాజా, రుణ్,రవితేజ,అభిరామ్,రాజేందర్,మహేష్, సతీష్,ధన కృష్ణస్వామి,అనిల్,సురేశ్ తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామాభివృద్ధి..

**నిజాంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ)** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టామని నస్కల్ గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్ అన్నారు.గ్రామానికి సంబంధించి మహిళా సమైక్య భవనానికి రూ.10లక్షలు,సిసి రోడ్డుకు రూ.6లక్షలు,స్కూల్ డ్రైనేజీకి సంబంధించి రూ.3 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామానికి నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మండలానికి మరింత అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,దేశెట్టి లింగం,మద్దికుంట శ్రీనివాస్,అంజాగౌడ్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.





## బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మిచెక్కుల పంపిణీ..






**బెల్లంపల్లి,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో కల్యాణలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యం వహించగా,33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. 33వ వార్డుకు చెందిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావస్వాతి రమేష్,వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోందని తెలిపారు.

## మంచిర్యాలలో జరిగిన దుర్గం చిన్నయ్య బిడ్డ పెళ్లి కేటీఆర్ హాజరు





**బెల్లంపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కుమార్తె నిహారిక-నిశాంత్ వివాహం అత్యంత వైభవంగా జరిగింది.రాజకీయ,సామాజిక ప్రముఖుల సమక్షంలో ఈవివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది.ఈ శుభకార్యానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వేదికపై కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అభిమానులు తరలివచ్చి సందడి చేశారు. ఎంఎన్ఆర్ గార్డెన్స్ పరిసరాలు శోభాయమానంగా అలంకరించబడగా,వివాహం సందర్భంగా ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా పలువురు నాయకులు దుర్గం చిన్నయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.మొత్తంగా ఈవివాహ వేడుక జిల్లాలో చర్చనీయాంశంగా నిలిచింది.

# ఉప్పల్ డివిజన్ న్యూశాంతినగర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు




కరువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్,ఏప్రిల్12(సూర్యరేఖ) ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి,పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు.కాంగ్రెస్ పార్టీ లో న్యూ శాంతినగర్ అధ్యక్షులు బి.లక్ష్మయ్య,జనరల్ సెక్రటరీ కె.సైదులు,ఉపాధ్యక్షులు పరశురామ్,జాయింట్ సెక్రటరీ ప్రభాకర్,జాయింట్ సెక్రటరీ బి.శ్రీకాంత్ ,మాజీ అధ్యక్షులు లకన్,మాజీ అధ్యక్షులు గంట చంద్రశేఖర్ రెడ్డి, మెంబెర్స్ పి.మత్స్యగిరి,జి.యాదగిరి,ఉదయ్, నర్సింహా,మల్లయ్య,కృష్ణ,దర్శన్,ఉప్పలయ్య , మారయ్య,రాజు,సోమయ్య,సాయికుమార్, సత్తయ్య ,బి.శివ,జనార్ధన్,కిష్టయ్య,సుదర్శన్, పూరషోత్తం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏబ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవిరెడ్డి,వెంకటేష్ గుప్తా,అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ ,అల్వాల భాస్కర్,నోముల సురేష్,మోహన్ నాయక్,రంగుల శేఖర్,శివ,ధనలక్ష్మి, భవాని,మమత,రాణి ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తాచాటిన 'స్ఫూర్తి' విద్యార్థులు..









**మేడ్చల్,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం.డి.సమ్రీన్ 470మార్కుల గాను 466 మార్కులు,మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో నైలా ఫాతిమా 440 మార్కులకు గాను 435 మార్కులు,సిఇసి మొదటి సంవత్సరం గ్రూపులో సాక్షి కుమారి 500మార్కుల గాను 491మార్కులు సాధించి మేడ్చల్ పట్టణంలో మొదటి స్థానాల్లో నిలిచారు.ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో తనిషా పర్వీన్1000 వార్కులకు గాను992మార్కులు,ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో తాటికొండ శ్రీలక్ష్మి1000 మార్కులకు గాను 981మార్కులు,ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో మనీష్ కుమార్ 1000 మార్కులకు గాను 981మార్కులు,ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో కాజల్ 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్య సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు. మేడ్చల్ పట్టణంలో ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం ముందంజలో ఉంటుందని కళాశాల యాజమాన్య సభ్యులు తెలిపారు.కళాశాల అధ్యాపకులకు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్,కమలాకర్ రెడ్డి,దేవరాజ్,గణేష్,రామ్ శంకర్,సత్యనారాయణ, అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..



మేడ్చల్,ఏప్రిల్12(సూర్యరేఖ) డంపింగ్ యార్డ్ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు యూనియన్ విఫలం అయ్యిందని డంపింగ్ యార్డ్ కేవిఆర్ బేస్ లైన్ రిసోర్స్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ పి.నారాయణ అన్నారు.ఆదివారం మేడ్చల్ జిల్లా బిఆర్ టియు అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. మన కార్మికుల సమస్యల పరిష్కారానికి,హక్కుల రక్షణకై బిఆర్ టియు ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడదామని పిలుపునిచ్చారు.జవహర్ నగర్ డంపింగ్ యార్డులో కెవిఆర్ బేస్ లైన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు యూనియన్ పూర్తిగా విఫలం అయిందన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ యూనియన్ అడ్వైజర్ సంబు ప్రబాకర్,జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి,సభ్యులు సురేష్,మల్లికార్జున్, ప్రభాకర్,రాజ్ ఁమార్,వెంకటయ్య,హరినాథ్,రాజు, దశరథ రాజ్,రామ్ రెడ్డి,మహమ్మద్ ఇమ్రాన్,మల్లేష్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అటకెక్కిన 'రింగు'..

-మొదటిపేజీ తరువాయి

పిలుస్తారన్న మాట వినిపిస్తోంది. వెరసి, రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగం పనులు ఇప్పట్లో మొదలు కావు.

### ప్రయారిటీ జాబితాలో లేకపోవటమే...

ట్రిపుల్ ఆర్ రెండు భాగాలు పూర్తి చేసేందుకు దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు కానున్నాయి. అందులో ప్రస్తుతానికి ఉత్తర భాగాన్ని మాత్రమే కొలిక్కి తెస్తున్నందున, దానికి రూ.18 వేల కోట్ల వరకు ఖర్చు కానుంది. దేశవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ వేలు, జాతీయ రహదారుల విస్తరణపై ఫోకస్ చేస్తున్న కేంద్రం వాటిని ప్రయారిటీ లిస్టులో చేర్చుకొని పనులు మొదలుపెడుతోంది. ట్రిపుల్ ఆర్ ప్రయారిటీ జాబితాలో లేదు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలు, రాజకీయంగా లాబీయింగ్ చేస్తున్న రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు వీలు చిక్కుతోంది. గతంలో భారత్‌మాల పరియోజనలో ట్రిపుల్ ఆర్‌ను చేర్చి వేగంగా టెండర్ల ప్రక్రియ వరకు తెచ్చినా, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి--కేంద్రానికి మధ్య ఆ ప్రాజెక్టు భూసేకరణ డబ్బు డిపాజిట్ చేసే విషయంలో పేచీ నెలకొని మాటల యుద్ధానికి దారి తీసింది. దీంతో ట్రిపుల్ ఆర్‌ను అప్పట్లో ప్రయారిటీ జాబితా నుంచి కేంద్రం తొలగించింది. ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితి కొనసాగుతోంది. టెండర్లు పిలిచినా, కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆధ్వర్యంలోని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ ఆమోద ముద్ర వేయలేదు.కేంద్ర ఆర్థిక శాఖ పర్యవేక్షణలో ఉండే ఈ కమిటీ ఆమోద ముద్ర వేస్తేనే ఆ ప్రాజెక్టుకు బడ్జెట్ విడుదలవుతుంది. ఆ ఆమోదం లేకుంటే టెండర్లను ఖరారు చేయటం కుదరదు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి ఇప్పుడు ఆ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. బడ్జెట్ విడుదల కాకపోయేసరికి టెండర్లను ఖరారు చేయలేక అరడజను మార్లు గడువు పొడిగిస్తూ ఎన్‌హెచ్ఏఐ కాలయాపన చేయాల్సి వస్తోంది.

### ఖర్చు తగ్గించాలని....

రింగురోడ్డుకు భారీగా ఖర్చు చేయాల్సి రావటాన్ని కూడా ఇటీవల సమీక్షించిన కేంద్ర ఆర్థిక శాఖ, ఖర్చును తగ్గించాల్సిందిగా కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు సూచించింది.

# బీరప్పగడ్డ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేయాలి..

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



ఉప్పల్,ఏప్రిల్12(సూర్యరేఖ) బీరప్పగడ్డ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి బ్యాంకుకాలనీ పార్కువరకు రూ.25లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పర్యవేక్షించారు. అనంతరం వారు జిహెచ్ఎంసి అధికారులు,కాంట్రాక్టర్,తో మాట్లాడుతూ...ఈనెల 30తారీఖున లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో పనులను త్వరత గతిన పూర్తి చేయాలని,కళ్యాణ మహోత్సవం వరకు అన్ని పనులు పూర్తి చేయాలని వారిని కోరడం జరిగింది.కాలనీల నుండి ఉప్పల్ చౌరస్తాకు వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరత గతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి,కోకొండ జగన్,బింగి శ్రీనివాస్,గోవు ఆనంద్,ఇంద్రసేనారెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణగౌడ్,బాలు,శ్యామ్,బంటి గౌడ్,చిన్న, మైసలు,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న మెదక్ లో జరిగే రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియాలో పాల్గొనండి..




డిసిటిఓ జెల్లసుధాకర్ పిలుపు..

నిజాంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఉదయం 6:30గంటలకు మెదక్ పట్టణంలో జరిగే రన్ ఫర్ కాస్ట్ ఫ్రీఇండియాలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డిసిపిఓ జిల్లా సుధాకర్ పిలుపునిచ్చారు.ఆదివారం నిజాంపేట మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియా పోస్టర్,ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా సుధాకర్ మాట్లాడుతూ...కుల వ్యవస్థ దేశ ప్రగతికి అడ్డుకట్టగా మారిందన్నారు.కుల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఏప్రిల్ 14న ఉదయం మెదక్ పట్టణంలోని మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహం నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు రన్ ఫర్ క్యాస్ట్ ఫ్రీ ఇండియా ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,కొమ్మట బాబు,ఉషన్న గళ్ళ మురళి, బొమ్మల మైసయ్య,టంకరి లక్ష్మణ్,బ్యాగరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ నూతన కమిటీ ఎన్నిక



**నిజాంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం రాత్రి శివాజీ విగ్రహా ఆవిష్కరణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ నూతన అధ్యక్షుడిగా సర్పంచ్ చలిమేటి నరేందర్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్,వెంకటేష్ గౌడ్, కోశాధికారులుగా రాజు,తిరుపతి నియమితులయ్యారు.గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేసేందుకు ఈనూతన కమిటీ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నేడు ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమానత్వం సామాజిక న్యాయ సదస్సు..

ఉప్పల్,ఏప్రిల్12(సూర్యరేఖ) ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 13వ తేదీ సోమవారం తేదీ సమానత్వం,సామాజిక న్యాయ సదస్సు జరుగుతుంది.సదస్సుకు సంబంధించిన పోస్టర్ ను ఆదివారం సమన్వయకర్తలు ఆవిష్కరించారు.డా.బిఆర్ అంబేద్కర్ రాసిన కులనిర్మూలన అనే పుస్తకం సమీక్ష రాష్ట్రస్థాయి పోటీలు జరుగనున్నాయి.రాజనీతిశాస్త్ర విభాగాధిపతి పి.విజయ్ కుమార్,ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేయనున్నారు.
ముఖ్యాతిథిగా ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి, కవయిత్రి,రచయిత్రి జూపాక సుభద్ర విచ్చేసి రాష్ట్రస్థాయి పుస్తక సమీక్ష పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహించనున్నారు.అనంతరం ఆమె "మౌనంనుండి ప్రతిఘటన వైపు,మహిళలు మరియు కుల నిర్మూలన"అనే అంశంపై,గౌరవ




అతిథి, మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా.బండి రాజు"ప్రజాస్వామ్యం మరియు సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ ప్రణాళిక"అనే అంశంపై ప్రసంగించనున్నారని సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ తెలియజేశారు. విజేతలైన విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు గలవని సమన్వయ కర్తలు విజయ్ కుమార్,విశ్వనాథ్ కుమార్ తెలియజేశారు.

# ప్రతిభ చాటినఆదర్శ పాఠశాల..

కామారెడ్డి,ఏప్రిల్12(సూర్యరేఖ) ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఆదర్శపాఠశాల విద్యార్థినిలు తమ ప్రతిభచాటారు.సదాశివనగర్ విద్యార్థులు సాధించిన ఫలితాలు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు.ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 73మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 68.22శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లో 134 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 50మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 37.3శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఈ ఫలితాల్లో 1000 మార్కులకు గాను బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సాహితీ 988మార్కులు సీఈసీ విద్యార్థి సింధు 967మార్కులు ఎంపీసీ విద్యార్థి శ్రీవన్య944 మార్కులు సాధించడం జరిగింది.ప్రథమ సంవత్సరం సంబంధించి సీఈసీ విద్యార్థి సిహెచ్




రుచిక 459మార్కులు,500 మార్కులకు గాను బైపిసి విద్యార్థి సాత్విక 426 మార్కులు,440 గాను ఎంపీసీ విద్యార్థి ఏ.నిషిత444 మార్కులు 470 మార్కులకు గాను ఎమ్ఈసి విద్యార్థి జీ.మనీషా 340మార్కులు,500 మార్కులకు గాను సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ రాజారెడ్డి తెలిపారు.ఆదర్శపాఠశాలలో ప్రతిభ చాటడంతో మండల ప్రజలు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది..

కామారెడ్డి జిల్లా కార్యదర్శి బండారు శంకర్

**కామారెడ్డి,ఏప్రిల్12(సూర్యరేఖ)**
కేంద్ర ప్రభుత్వం 2005లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమాచార హక్కుచట్టాన్ని ప్రజలు యువకులు వజ్రాయుధంగా మలుచుకొని మానవ హక్కులను పరిరక్షించు కోవాలని అఖిలభారత సమాచార హక్కుచట్ట రక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పథకాలు వాటి ఖర్చుల వివరాలు బహిర్గతం చేయడంలో ప్రతి అంశం ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశద్వారం వద్ద సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలి అందులో సంబంధిత అధికారి హోదా ఫోన్ నెంబర్లు స్పష్టంగా పేర్కొన్నారు.
సమాచారం కోసం కార్యాలయ సమాచార అధికారికి 6(1)ప్రకారం దరఖాస్తు పెట్టుకోవాలి,30 రోజులలో సమాచారం అందించని పక్షంలో ఆపిలేట్ అధికారికి ఆపిల్ చేసుకోవాలని తెలిపారు.అప్పటికి సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ కు అప్పిలు చేసుకోవాలని వెల్లడించారు. ఈ చట్టం గురించి తెలియక విద్యార్థులు యువకులు, కార్యాలయాలు చెట్టు తిరుగుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ చట్టం అందరికీ తెలిపేందుకు దోమకొండ మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టంకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 9397312396 నంబర్,ను సంప్రదించాలని



ఆయన సూచించారు.

# హాజ్ యాత్రికులకు హెల్త్ క్యాంప్..

ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్ ముబాషీర్ అలీ ఆమీర్

**కామారెడ్డి,ఏప్రిల్12(సూర్యరేఖ)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక లక్ష్మీదేవిగార్డెన్ లో హాజ్ యాత్రికులకు ట్రైనింగ్ మరియు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ముబాషీర్ అలీ ఆమీర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ తోపాటు. కామారెడ్డి జిల్లా హజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఆఫీ జ్ ఫైముద్దీన్ మునీర్,జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ జావిద్ తోపాటు కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఉమారాణి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున కామారెడ్డి జిల్లాలోని హాజ్ యాత్రికులు హాజరై ఈ క్యాంపు విజయవంతం చేయాలని ఆయన యాత్రికులకు పిలుపునిచ్చారు.ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా హాజ్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముబాషీర్ అలీ ఆమీర్ తెలిపారు



## ఈనెల14న చిలుకానగర్ లో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలకు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆహ్వానం..



**ఉప్పల్,ఏప్రిల్12(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ పరిధిలో ఈనెల14వ తేదీ మంగళవారం చిల్కానగర్ లోని ఇందిరాగాంధీ బొమ్మ వద్ద నిర్వహించనున్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని చిల్కానగర్ డివిజన్ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులసేవా సంఘం వారు ఆహ్వానించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ బొమ్మ వద్ద షెడ్యూల్ కులసేవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మందముల పరమేశ్వర్ రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంఘం సభ్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆకిటి ఆగంరెడ్డి,కురేలి యాదగిరి,పొంగరి రామచంద్,పల్లాటి కృష్ణాయ, పల్లాటి డేవిడ్ రాంచర్ల బలరామ్,కొంౘ్ర రాములు, పగిడం రామ్ నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా మండల బ్లాక్ బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి..

జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్



**కామారెడ్డి,ఏప్రిల్12(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఏఐసీసీ మహిళా అధ్యక్షురాలు అల్కాలాంబ తెలంగాణ ఇన్చార్జ్ మయూరి సింగ్ టిపిసిసి మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు కమిటీలు వేయడం జరుగుతుంది.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మహిళ మండల బ్లాక్ బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్,లకు వారు దిశా నిర్దేశం చేశారు.ఆదివారం జరిగిన రివ్యూ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షురాలు అల్కా లాంబ పాల్గొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా ప్రతి మహిళా కార్యకర్తలు ముందుకు రావాలని ఆమె అన్నారు.ఈ రివ్యూ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సుమా స్వప్ననాగరాణి తో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

## డీజీపీ శివధర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి





**బెల్లంపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.కన్నెపల్లి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీకి ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి,పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి,శాంతిభద్రతల పరిరక్షణపై పరస్పరం చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,సబ్ కలెక్టర్ మనోజ్,డీసీపీ భాస్కర్ తదితర ఉన్నతాధికారులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఉసిరికాయలపల్లి..

**ఎక్కడ ఏసిన గొంగళి అక్కడేనే..**
**గ్రామస్తులు ఆగ్రహం..**

కారేపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ) మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి నోచుకోని స్థితికి రోజురోజుకి దిగజారిపోతుంది.ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా తయారయింది.ప్రతి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,కానీ ఉసిరికాయలపల్లిలో మాత్రం మల్టీపర్పస్ సిబ్బందితో సైడ్ కాలువల క్లీన్ చేయడం,వాటర్ ట్యాంక్ క్లియర్ చేయడం,తప్ప పిడికెడు మట్టి తీసి ఎక్కడ వెయ్యడం జరగలేదు.వేరే అభివృద్ధికి బాట ఇప్పటివరకు ప్రయత్నం కూడా చేయలేదు.దీనిపై గ్రామ సెక్రటరీ నిరంజన్ కి ఫోన్ చేసి అడగగా మిషన్ భగీరథ వాటర్ ఇబ్బందికరంగా ఉందని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ప్రత్యయనమంగ గ్రామపంచాయతీ ట్యాంకర్ తో ప్రతి వార్డులో వాటర్ సప్లై చేసే విధంగా కృషి చేయాలని, ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.ప్రతి నెల ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయం ఏం చేశారని అడిగితే సమాధానం చెప్పడం లేదు.కావున ఉన్నత అధికారులు



ఉసిరికాయలపల్లి అభివృద్ధి గురించి పట్టించుకోవాలని గ్రామస్తులు కోరారు.

## తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల
## కల్లూరు బాలికల ప్రతిభకు ప్రతిష్టాత్మక గుర్తింపు..












**ప్రైవేట్ కాలేజీకి ధీటుగా మేము సైతం..**

**ఖమ్మం,ఏప్రిల్12(సూర్యరేఖ)** కల్లూరు విద్య అంటే కేవలం మార్కులు కాదు,కృషి, పట్టుదల,లక్ష్యసాధనకు నిదర్శనం కూడా అనే విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కు చెందిన బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచారు.తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల(తెలంగాణా స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్)విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.క్రమశిక్షణ,కఠిన శ్రమ, సమయపాలనతో చదువుకున్న ఫలితంగా ఈ విజయాన్ని సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ బి. కనకదుర్గ పేర్కొన్నారు.ఈ విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం,తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఉపాధ్యాయురాలుకు అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఇటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని,ఇతర విద్యార్థులు కూడా వీరిని చూసి స్ఫూర్తి పొందాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధూవరులను
## ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ,ఏప్రిల్12(సూర్యరేఖ) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి శివారు రేఖ్యతండా గ్రామానికి చెందిన బానోత్ బాలు, పార్వతి దంపతుల కుమార్తె లక్ష్మి(కావ్య),శివ,ల వివాహం రేఖ్య తండాలోని స్వగృహంలో జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్,బిఆర్ఎస్ సీనియర్ నేత రామడుగు అచ్యుత రావు,మాజీ ఎంపిటిసి గుగులోత్ భాస్కర్,సురేష్,బాలు,గణేష్,సురేష్, అనిల్,ప్రేమ్ చంద్,వీరన్న,రాము తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన..

దాసరి పవన్



**కామారెడ్డి,ఏప్రిల్12(సూర్యరేఖ)** జనసేన పార్టీ నాయకులు బాల రత్నం వివాహానికి తెలంగాణ రాష్ట్ర పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి పవన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన వధూవరులకు జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి ఆశీస్సులు ఉంటాయని దాసరి పవన్ అన్నారు.ఈ వివాహ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

### ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్..

తానంచర్ల సర్పంచ్ కొమ్ము అశోక్




**మరిపెడ,ఏప్రిల్12(సూర్యరేఖ)** అనారోగ్యానికి గురై పలు దవాఖానాల్లో చికిత్స చేయించుకున్న బాధితులకు ఆపదలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని తానంచర్ల సర్పంచ్ కొమ్ము అశోక్ అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ కృషితో మంజురైన సీఎంఆర్ఎఫ్ ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఉపసర్పంచ్ రామసహాయం శశినందన్ రెడ్డితో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... పేదింటి కష్టాలకు ఎమ్మెల్యే రామచంద్రుడు అండ నిలుస్తున్నారన్నారు.పేద,మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు.పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.డోర్నకల్ నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి,పేద ప్రజల పెన్నిధి,అభివృద్ధి ప్రదాత డాక్టర్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎమ్మెల్యేకు లబ్ధిదారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామసహాయం శశినందన్ రెడ్డి,వార్డ్ మెంబర్ గజ్జల అశ్విని,గ్రామ పెద్దలు వాసంశెట్టి రమేష్,బొక్క సురేష్,తదితరులు పాల్గొన్నారు.

### నిజాంపేటలో ముమ్మరంగా వాహనాల తనిఖీ..




**నిజాంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ రాజేష్ ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.రోడ్డుపై వాహనాలు నడిపే వాహనా దారులు రోడ్డు భద్రతా నియమాలను సూచ తప్పకుండా పాటించాలన్నారు.హెల్మెట్,సీట్ బెల్ట్, ధరించివాహనాలు నడపాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు అయితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయ్ ఉన్నారు.

# కల్లూరును నియోజకవర్గం చేసేవరకు నిద్రపోము..

జేఏసీ నాయకుల కల్లూరు నియోజకవర్గ సాధన తొలి సన్నాహక సమావేశం...

**ఖమ్మం,ఏప్రిల్12(సూర్యరేఖ)** కల్లూరు నియోజకవర్గ" సాధన తొలి సన్నాహక సమావేశం కల్లూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆల్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా సీనియర్ రిపోర్టర్ "మున్నాఫ్"అధ్యక్షత వహిస్తూ ఆల్ పార్టీ నాయకులను వేదిక మీదకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సభ అధ్యక్షులు మునాఫ్ మాట్లాడుతూ... ఈ సన్నాహక సమావేశం నాయకులకు పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేయడం జరిగిందని,మనం అందరం "కల్లూరు"అభివృద్ధి కోసం"కల్లూరు నియోజకవర్గ"సాధన కోసం పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ... కల్లూరు ఎప్పటినుంచో సమితిగా ఉందని,కల్లూరు ఎప్పుడో నియోజకవర్గం అవ్వాల్సిందని కానీ కొన్ని అనివారక కారణాలవల్ల అప్పుడు నియోజకవర్గం కాలేదని,ఇప్పుడు అవకాశం వచ్చింది కనుక కల్లూరుని అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు,జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసి పార్లమెంట్ నియోజకవర్గంగా కూడా ఏర్పాటు చేయాలని అందుకు కల్లూరుకు అన్ని విధాలుగా అర్హతలు ఉన్నాయని తెలిపారు. కల్లూరులో ఉన్నటువంటి ఆల్ పార్టీ నాయకులు కల్లూరు మండలంలో ఉన్నటువంటి అన్ని పంచాయతీలలో తీర్మానం చేయించి అందరం కలిసి స్థానిక ఎమ్మెల్యే,మంత్రులు,జిల్లా కలెక్టరుకు వినతి పత్రాలు అందజేసి కల్లూరు నియోజకవర్గ సాధనకు కృషి చేయాలని సూచించారు. అందుకు ఆల్ పార్టీ నాయకులు పార్టీలకతీతంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ నాయకులు లక్కినేని కృష్ణ,జాస్తి శ్రీనివాసరావు,కట్ట అజయ్ బాబు,లక్కినేని రఘు, ధరావత్ మోహన్,దామల







దయాకర్,తుమ్మలపూడి పుల్లారావు,కీసర నిర్మల మోహన్ రెడ్డి,శీలం కృష్ణారెడ్డి,ఉబ్బన రాంబాబు,యాసా శ్రీకాంత్,నోటి కృష్ణారెడ్డి,పరిమి భరత్,రిపోర్టర్ రాథోడ్ శ్రీనివాస్,బొల్లం ఉపేందర్ జేఏసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలి..

శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు ఆహ్వాన పత్రిక అందజేసిన కోరిన నిర్వాహకులు

**రాజేంద్రనగర్,ఏప్రిల్12(సూర్యరేఖ)** హిందూ ఐక్యతను బలోపేతం చేయడం,సాంప్రదాయ విలువలను కాపాడడం లక్ష్యంగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్‌లో ఈనెల 19న సాయంత్రం 5:30 గంటలకు శ్రీశివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు సమ్మేళన కమిటీ అధ్యక్షులు బి.కుమార్,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సి.చంద్రమౌళి గౌడ్,బండారి బాలకృష్ణ,లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హిందూ భక్తులు,ప్రజలు హాజరుకావాలని కోరుతున్నారు. గ్రామస్థుల్లో ఇప్పటికే ఈ కార్యక్రమంపై విశేష ఆసక్తి నెలకొంది. హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం,సాంస్కృతిక పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ శ్రీమాణికేశ మహాసంస్థానం దామర్చేడ్,తెలంగాణ సాదు



పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు,బ్రహ్మర్షిరేవల్లి రాజుశర్మ చండీ ఉపాసకులు భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు,ముఖ్యవక్త డాక్టర్.వేద ప్రకాష్,మహిళ భక్త జి.ప్రసన్నలక్ష్మి,ప్రముఖులు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ,సంస్కృతి గొప్పతనం,యువత బాధ్యతలపై ప్రసంగాలు చేయనున్నట్లు తెలిపారు.

కార్యక్రమానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా చర్యలు,పార్కింగ్ సదుపాయాలు,తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు. సమ్మేళనం శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో బుద్వేల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్,కోరని నరేందర్,దేవులపల్లి భాస్కరరావు,ఓగిరాల హరికిషన్,ఎం.సురేష్,రమేష్,రిపోర్టర్ రామకృష్ణ,రాజేందర్,నర్సింగ్ రావు, దయానంద్,సమ్మేళనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి తరలిన గులాబీ శ్రేణులు..

**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానుండటంతో మందమర్రి పట్టణంలో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. పట్టణంలోని వివిధ వార్డులు,కాలనీల నుంచి కార్యకర్తలు భారీ ఎత్తున ఒకేచోట చేరి ర్యాలీ రూపంలో బయలుదేరారు. కార్యకర్తలు పార్టీ జెండాలు ఎగురవేస్తూ,నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు కదిలారు. యువత,



మహిళలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణం గులాబీ వర్ణంతో కళకళలాడింది. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకంతో కార్యకర్తలు సమావేశానికి తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యే భవిష్యత్తుకు బలమైన ఆయుధం..

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు

తెలంగాణ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల

అభినందనలు



**కారేపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ)** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాల సందర్భంగా రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల/విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని,తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి కష్టపడి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు నిజంగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.

ఇలాంటి ప్రతిభావంతులైన యువత మన ప్రాంత భవిష్యత్తును నిర్మించే శక్తిగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇక్కడితో ఆగిపోకుండా మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో స్థిరమైన మార్పు తీసుకురాగలమని,యువత తమ ప్రతిభను సానుకూల దిశగా మలచాలని సూచించారు. అలాగే ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహానికి లోనవ్వకుండా,ఓటమిని విజయానికి తొలి మెట్టుగా భావించి మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ఓటమి ఒక పాఠమని,భవిష్యత్తులో గొప్ప విజయాలకు దారి తీస్తుందని తెలిపారు.

## ఎర్రకుంట స్మశాన వాటిక నూతన కమిటీని సన్మానించిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఏప్రిల్12(సూర్యరేఖ)** ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీకి అధ్యక్షుడిగా శ్రీమూర్తి నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కార్తీక్,కోశాధికారిగా కొమ్మగాళ్ల కౌశిక్,ను ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆదివారం బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,ను నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సాయిజన్ శేఖర్ శాలువాలతో సత్కరించడం జరిగింది. ఎర్రగుంట హిందూ స్మశాన వాటికను వైకుంఠధామం చేయడానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. ఇప్పటికే కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్,లోపల సిమెంట్ రోడ్లు వేయించడం జరిగిందని,అలాగే వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని,కొత్తగా మరో రూ.50 లక్షలతో స్నానాల గదులు మరియు కొత్త బర్నింగ్ ప్లాట్ఫారం నిర్మిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బందెల మనోజ్,సందీప్,బొడ్డు శివ, విష్ణు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్..



**కామారెడ్డి,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా గురుకుల విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని ప్రిన్సిపాల్ అమర్ సింగ్ తెలిపారు. గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న ఎస్.కళ్యాణ్ ఇంటర్ ఫస్టియర్ బైపిసి గ్రూప్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు 440మార్కులకు 438మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. సెకండ్ ఇయర్ విద్యార్థి డి. రాకేష్ 1000మార్కులకు 984మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...తెలంగాణలో ప్రైవేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్టేట్ ర్యాంక్ సాధించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్తాపూర్ శ్రీమేధా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** అత్తాపూర్ శ్రీమేధా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. 2025--26ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభకనబరిచి,రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తాచాటారు. ఈ ఏడాది మొత్తం32 రాష్ట్రస్థాయి ర్యాంకులను(టాప్10)లో కైవసం చేసుకున్నట్లు కళాశాల చైర్మన్ వి.ఎన్.అయ్యన్న బాబు తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో జే.అక్షయ(993/1000),ఎన్.ఇమ్మాన్యుయేల్ స్టెయిన్స్(988/1000),అదిబా(986/1000), జూనియర్ ఎంపీసీలో సాయికౌశిక్(466/470), హర్షిత్(466/470),రాజ్‌శ్రీ (465/470),జూనియర్ బైపీసీలో వినిల్ సర్వేష్ పి(436/440),ఎండి ఫహద్ ఆలీ(432/440),జూనియర్ సీఈసీలో ఆర్.షణ్ముఖ్(492/500),జూనియర్ ఎంఈసీలో హరిణి(487/500)లు సాధించినట్లు తెలిపారు. ఈ అసాధరణ ఫలితాలు తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కఠోర శ్రమకు నిదర్శనమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ... అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన టీచింగ్,నాన్--టీచింగ్ సిబ్బందిని అభినందించారు. డైరెక్టర్ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ...టాపర్లందరీని ఘనంగా సన్మానించి వవారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలనా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ పాఠశాల విద్యార్థులు





**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పిఎం శ్రీతెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా సత్తా చాటగా,మందమర్రి పట్టణంలోని పిఎం శ్రీతెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీం తెలిపారు. విడుదలైన ఫలితాల్లో రెండవ సంవత్సరం విద్యార్థులు 92శాతం ఉత్తీర్ణత సాధించగా,మొదటి సంవత్సరం విద్యార్థులు 81 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.వైష్ణవి 983మార్కులతో ప్రథమ స్థానం సాధించగా,వర్షిణి 980మార్కులతో ద్వితీయ స్థానం పొందింది. బైపిసి విభాగంలో టి.హర్షిణి960 మార్కులతో మొదటి స్థానం,పి.హాసిని952 మార్కులతో రెండవ స్థానం సాధించారు. సీఈసీ విభాగంలో టి.సాయి నేహ949 మార్కులతో ప్రథమ స్థానం దక్కించుకోగా,బి.అక్షిత 936మార్కులతో ద్వితీయ స్థానం పొందింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 467మార్కులతో ఒక విద్యార్థి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించగా,ఈ. ప్రణయ్ 463 మార్కులతో రెండవ స్థానం దక్కించుకున్నాడు. బైపిసి విభాగంలో బి.క్షేత్రాణి 434 మార్కులతో మొదటి స్థానం,కె.కార్తీక 430మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. సిఈసి విభాగంలో కె.అభిరామ్ 463మార్కులతో ప్రథమ స్థానం పొందగా,కె.శ్రీహరిని 425మార్కులతో రెండవ స్థానం సాధించింది. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం అభినందనీయమని వారు పేర్కొన్నారు. మంచి మార్కులతో పాఠశాలను జిల్లా స్థాయిలో నిలబెట్టిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సారా తస్నీమ్,ఉపాధ్యాయులు అభినందించారు

# గోదావరి నీటిలో మునిగి విద్యార్థి మృతి



**ఆదిలాబాద్,ఏప్రిల్12సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణానికి చెందిన మహమ్మద్ ఉస్మానుద్దీన్(14) విద్యార్థి ఈత రాక ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి చనిపోయాడు. లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం..కోర్ట్ ఏరియాకు చెందిన ఈ విద్యార్థి తన స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం గోదావరి నదిలో స్నానం చేయడానికి వెళ్ళాడు. గోదావరి నదిలో స్నానం చేస్తుండగా ఈత రాక అందులోనే మునిగిపోవడం చూసి అదే పట్టణానికి చెందిన స్నేహితుడు షేక్ అమాన్ వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తెలపడంతో కుటుంబ సభ్యులు వచ్చి గోదావరి నీటిలో వెతకగా మృతదేహం లభ్యమైంది. వెంటనే అతన్ని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చూపించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి పెద్దనాన్న షఫీవుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

## ఇంటర్ మొదటి సంవత్సరంలో మెరిసిన ద్యుతీశ్రీ..

97శాతం మార్కులతో ప్రతిభ చాటిన టీవీ9 రిపోర్టర్ బాలసుబ్రమణ్యం కుమార్తె






రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(సూర్యరేఖ) మెహదీపట్నంలోని సెంటెన్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విద్యార్థిని ద్యుతీశ్రీ అద్భుత ఫలితాలతో అందరినీ ఆకట్టుకుంది. రాజేంద్రనగర్ టీవీ9 రిపోర్టర్ మద్దూరి బాలసుబ్రమణ్యం కుమార్తె అయిన ద్యుతీశ్రీ, తాజాగా విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 97శాతం మార్కులు సాధించి ప్రతిభను చాటింది. ఈ విజయంపై కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. తండ్రి బాలసుబ్రమణ్యం,తల్లి సౌజన్య,తమ కుమార్తెకు మిఠాయిలు తినిపిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఆమె కృషి,పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిందని,భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ద్యుతీశ్రీ విజయంతో కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు,బంధువులు సామాజిక మాధ్యమాల్లో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## బెల్లంపల్లిలో అంగన్వాడీల్లో డిజిటల్ సేవలకు కొత్త దిశ..





**బెల్లంపల్లి,ఏప్రిల్ 12 (సూర్యరేఖ)**బెల్లంపల్లి గ్రామీణ మహిళలు,చిన్నారుల సంక్షేమానికి కీలకమైన అంగన్వాడీ సేవలను సాంకేతికతతో మరింత బలోపేతం చేసే దిశగా బెల్లంపల్లిలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గర్భిణులు,బాలింతలు,చిన్నారుల ఆరోగ్య,పోషకాహార వివరాలు ఇకపై యాప్‌లో తక్షణమే నమోదు కావడంతో సేవల పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం అవుతుందని స్పష్టం చేశారు. కాగితాల రికార్డులకు బదులుగా డిజిటల్ విధానం ప్రవేశంతో పారదర్శకత పెరిగి,ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం అవుతుందని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థలో నాణ్యత,సమర్థత, బాధ్యతాయుత సేవలకు ఇది కొత్త మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,వైస్ చైర్మన్,కౌన్సిలర్ పోలు ఉమాదేవి,శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్!

ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు.

# ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బిజెపి

పోటు రంగారావుపైన పెట్టిన దేశ ద్రోహం కేసు ఎత్తివేయాలి..

**కారేపల్లి,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణచివేచే దుశ్చర్యలకు పాల్పడుతుందని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై దేశ ద్రోహం కేసు పెట్టి 22వ తేదీన కోర్టుకు హాజరు కావాలని,ఎనఐఏ నోటీస్ జారీ చేయడం ప్రశ్నించే గొంతుకలను అణచటమేనన్నారు.బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక,నిర్బంధ నిరంకుశ చేస్తుందని,ప్రజల హక్కులపై మాట్లాడే ప్రతిపక్షాలను ముఖ్యంగా వామపక్షాలపై కేసులు,జైళ్ల వంటి నిర్బంధాలు పెడుతుందన్నారు.బిజెపి పాలనలో ప్రజా పక్షాన నిలుస్తున్న అభ్యుదయ వాదులు.కమ్యూనిస్టు, వామపక్ష నాయకులకు భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులు,పేదలకు అండగా ఉండే వారిని మావోయిస్టుల పేరుతో మట్టు పెడుతున్నారన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార లక్ష్యంగా పనిచేసే వామపక్ష కమ్యూనిస్టు నాయకులను అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి



వేరి పడేస్తాం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటించటం సిగ్గుచేటన్నారు.కేంద్రం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. దానిలో భాగంగానే మాస్ లైన్ నేత పోటు రంగారావు పై అక్రమ కేసుపై నోటీసు ఇచ్చారని,దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు,తలారి దేవప్రకాష్, భానోత్ బన్సీలాల్,ముక్కాసీతారాములు,తుమోజు రామ్మూర్తి,మద్దెల నాగయ్య,కేశగాని రామ్మూర్తి, దాసరి మల్లయ్య,రవి,శోభన్,మురళి,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాంపురం గ్రామానికి చెందిన దోమల హాశ్రీత అత్యుత్తమ ప్రతిభ.

భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి..
హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు దోమల సత్య శ్రీనివాస్,దివ్యవాణి, గ్రామస్థులు,బంధు మిత్రులు

మరిపెడ,ఏప్రిల్12 (సూర్యరేఖ) ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన విద్యార్థిని దోమల హాశ్రీత ఉత్తమ ప్రతిభ కనబర్చింది.మరిపెడ మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన దోమల సత్య శ్రీనివాస్,దివ్యవాణి దంపతుల కుమార్తె దోమల హాశ్రీత నారాయణ కాలేజ్ కుంట్లూర్ బ్రాంచ్‌లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదుతుతున్నది. ఇంటర్ చదువుతున్న ఆమె 470మార్కులకు గాను 465 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ చాటుకుంది.హాశ్రీత తండ్రి దోమల సత్యశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని,క్రమశిక్షణతో కృషి చేయడం వల్లే ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు.ఆమె సాధించిన ఈ ప్రతిభకు తల్లిదండ్రులు,గ్రామస్థులు,బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.



# ఇంటర్‌లో సింగరేణి మహిళా కళాశాల విద్యార్థినుల 'విజయ దుందుభి'

**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామ పరిధిలోని సింగరేణి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి 'విజయ దుందుభి' మ్రోగించారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో విద్యార్థినులు సాధించిన అత్యుత్తమ మార్కులు కళాశాల ఖ్యాతిని మరింతగా పెంచాయి.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ మాట్లాడుతూ...ఈ విజయాన్ని విద్యార్థినుల కృషి,అధ్యాపకుల మార్గదర్శకం,తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన ఫలితమని తెలిపారు.రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విద్యార్థినులు కళాశాలకు కీర్తి, గౌరవాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు.ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో నల్లాని వైష్ణవి 458 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా,మాటేటి సాత్విక 429మార్కులు,లింగాల శ్రావణి 427 మార్కులు సాధించారు.బైపీసీ విభాగంలో కస్తూరి అక్షరజ్యోతి 436మార్కులతో మెరిసి,ఖుషి చక్రచోర్తి 422 మార్కులు,జంగపెల్లి అంజలి 416మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలో ముస్కాన్ ఫాతిమ 450 మార్కులతో ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, కొండా లక్ష్మి ప్రసన్న 406మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో రౌదా కాతున్ 937 మార్కులతో అద్భుత ప్రతిభ కనబరిచగా,చీర్ల వైష్ణవి 874 మార్కులు,బొడ్డు స్రవంతి 795మార్కులు, బోయిని శివాత్మిని 754మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టారు.అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు తెచ్చిన విద్యార్థినులను,వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను హీరాలాల్ అభినందించారు.ఈ ఫలితాలు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.


2633203387
RAUDHA KHATOON
937/1000


2633203167
CHEERAL VAISHNAVI
874/1000


2633203341
BODDU SRAVANTHI
795/1000


2633203167
BOINI SHIVATHMINI
754/1000


2633103298
NALLANI VAISHNAVI
458/470


2633103615
MUSKAN FATHIMA
450/500


2633103596
KASTHURI AKSHARA JYOTHI
436/440


2633103514
MATETI SATHWIKA
429/470


2633103307
LINGALA SRAVANI
427/470


2633103621
KHUSHI CHAKRABORTHY
422/440


2633103247
JANGAPELLY ANJALI
416/440


2633103458
PALAKURTHI DEEPIKA
406/440


2633103159
KONDA LAXMI PRASANNA

Congratulations

## నేడు క్యాండిల్ ర్యాలీ జయప్రదం చేదాం..

బీజేపీ శ్రేణులు భారీగా తరలి రండి



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 1891ఏప్రిల్ 14న జన్మించారని,ఆదివారం ఆయన సామాజిక న్యాయం,సమానత్వం,విద్యకు చేసిన కృషిని స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ర్యాలీలు,సభలు,సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారని అందు చేత భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు టి.ఉమామహేందర్ పర్యవేక్షణలో సోమవారం 13న సాయంత్రం గం.4.30ని.లకు లాల్ బహదూర్ స్టేడియం వద్ద గల డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి ట్యాంక్బండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ గోల్కొండ జిల్లా కన్వీనర్ ధనారం నరహరి,జిల్లా కోకన్వీనర్ మజ్జి పూర్ణచంద్రరావు,బిజెపి నాయకులు సచిన్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...బీజేపీ గోల్కొండ జిల్లా పరిధిలోని పార్టీ,పార్టీ అనుబంధ వివిధ మోర్చా నాయకులూ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నామని తెలిపారు.

## జల జీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ..




**శివంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ పెంజర్ల మమత నరసింహయాదవ్ ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో జలజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుండ్లపల్లి గ్రామంలో మహిళలకు కుట్టు మిషన్ నేర్పించుట గురించి ముందుకు వచ్చిన జల జీవన్ తరఫున నందినిగౌడ్ ముందుకు వచ్చి మన గ్రామ మహిళలు సమక్షంలో కుట్టు మిషన్ గురించి చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తలారి సంతోష,ఎలుక సౌమ్యరెడ్డి,అక్కపల్లి అనిత,సాటి అచ్చిత,సత్తి సుస్మిత,సట్టి రమ్య,పెంజర్ల పూజ, మస్కూరి సరిత,ఎలుక సుజాత,పోయిన నవనీత, మస్కూరి కావ్య,కూతురు మస్కూరి,కవిత కూతురు మరియు గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలు పంపిణీ చేసిన డీజీపీ




**బెల్లంపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రాధాన్యతను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించి,అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్లకు స్పష్టమైన దృష్టి ఎంతో ముఖ్యమని తెలిపారు.డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉందని సూచించారు. పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెంపొందించడమే కాకుండా,ప్రమాదాల నివారణకు ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజి చంద్రశేఖర్ రెడ్డి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ నా, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,సబ్ కలెక్టర్ మనోజ్, డిసిపి భాస్కర్,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# భజ్యతండా గ్రామంలో అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

సర్పంచ్ హనుమంతరావు ఆగ్రహం..
బోరు నీటి సమస్య--ప్రజలకు ఇబ్బందులు,

కారేపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ) సింగరేణి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న భజ్యతండా గ్రామపంచాయతి పరిధిలోని మధుర నగర్ తండా గ్రామంలో ఉన్న బోరు నుండి గ్రామపంచాయతికి ఊరికి ఉపయోగించాల్సిన నీటిని కొన్ని వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామస్తుల సమాచారం ప్రకారం, శుక్రవారం భూక్యా మోతిలాల్ అనే వ్యక్తి బోరు పీజును తీసివేయగా,ఆదివారం లకావత్ కళ్యాణ్ అనే వ్యక్తి కూడా అదే విధంగా పీజును తొలగించడం జరిగింది.దీంతో బోరు నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇదిలా ఉండగా,ఎంపీ నిధుల కింద మంజూరైన సీసీ రోడ్ పనులు గురువారం ప్రారంభమయ్యాయి.రోడ్ పనుల్లో భాగంగా కట్టలు కట్టి నీళ్లు పోయాల్సి ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తులు అడ్డంకులు సృష్టించడం వల్ల పనులు సజావుగా సాగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను పరిష్కరించకుండా,ఇలా నిర్లక్ష్యం చేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.బోరు నీటిని అందరికీ సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని,అలాగే సీసీ రోడ్ పనులు ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తి చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారుఃః



## ఆలయ ఆనవాళ్ల,సంప్రదాయాలను కాపాడాలని శాంతియుత దీక్ష

మరిపెడ,ఏప్రిల్12(సూర్యరేఖ) మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల కేంద్రంలో ఆర్అండ్ బి అతిథి గృహం ఎదుట లంబాడీ విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు,రాజకీయ,ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష నిర్వహించారు.మరిపెడ గ్రామ పరిధిలోని మాకుల తండాలో ఉన్న మాకుల భావసంగ్ బావా,మ్యారమా భవాని క్షేత్రానికి సంబంధించిన పేర్ల మార్పుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ ప్రారంభించారు.సేవాలాల్ సేన డోర్నకల్ ఇంచార్జి నరేష్ నాయక్,లంబాడీల ఐక్య వేదిక నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు విజయకాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీను సంఘీభావం తెలిపారు.అలాగే ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్,జిల్లా నాయకుడు భూక్య రామ్మూర్తి నాయక్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్యప్రకాశ్ నాయక్, బహుజన సంఘాల నాయకుడు వడ్లకొండ ప్రవీణ్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..తమ పూర్వీకుల కాలం నుండి భావసంగ్ మహారాజ్, మ్యారమా భవాని పట్ల భక్తి కొనసాగుతోందని, క్షేత్రానికి సంబంధించిన సంప్రదాయాలను ఎవ్వరూ మార్చలేరని స్పష్టం చేశారు.స్థానికేతరులు అసత్య ప్రచారం చేస్తూ ఆలయ చరిత్రను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఆలయానికి సంబంధించిన ఆనవాళ్లను,సంప్రదాయాలను కాపాడాలని,పేర్ల మార్పును వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.



# ఎవరైనా రేషన్ బియ్యం కొనడం కానీ అమ్మడం కానీ చేస్తే వారిపై చట్టరీత్య చర్యలు..

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హెచ్చరిక

నర్సాపూర్ ఏప్రిల్11(సూర్యరేఖ)
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ చౌకదారుల దుకాణంను ఆదివారం అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను, బియ్యం నిలువలను పరిశీలించి రేషన్ కార్డు దారులతో మాట్లాడారు,కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలని డీలర్ కు సూచించారు,పిడిఎస్ లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని రేషన్ షాప్ డీలర్లు సమయపాలన పాటించాలని అన్నారు.ఎవరైనా రేషన్ బియ్యం కొనడం కానీ అమ్మడం కానీ చేస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.అలాగే మూడు నెలల రేషన్ ఈనెల 30తేదీ వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ,తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలి..
## జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య

**చండూర్ :** రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలని జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య అన్నారు. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు రైతు కట్కూరి నరసింహ వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, టీఎస్ఎం సీహెచ్ నాగయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క రైతు కొత్త వంగడాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను రైతులు పండిస్తే లాభసాటీగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతు వేసిన కొత్త రకం వరి పంటను పరిశీలించి రైతు అధిక దిగుబడి సాధించిన రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతన్న ట్రేడర్స్ డీలర్ దొమ్మాటి స్వామి, సంస్థ ప్రతినిధి నకిరేకంటి సైదులు గౌడ్, రైతులు మారగొని పాపయ్య, వరికుప్పల యాదగిరి, చొల్లేటి దశరథ, ఒట్టి కోటి శ్రీనివాస్, కటుకూరి సత్తయ్య, కారింగు నరసింహ, వరికుప్పల ముత్తయ్య, వరికుప్పల శ్రీనివాస్, ఎంపల్ల నరసింహ, దేవసారి యాదయ్య, ఓర్సు వెంకన్న, కట్కూరి కృష్ణయ్య, కట్కూరి నరసింహ, వరీకుప్పల వీరయ్య, రేవల్లి మహేష్, కారింగు రాజు, వరికుప్పల వెంకన్న, జక్కలి సిద్దు, నౌసు రాజు తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడి చేయమంటాడు.. చేస్తే వాటిని కొనడు..
## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుననదని.. పంట కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించలేదని.. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని సూచించారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకుని నష్టపోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం అని అన్నారు. పలు జిల్లాలలో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ పొడుగు పెంటయ్య



కారేపల్లి,ఏప్రిల్12(సూర్యరేఖ) మండల పరిధిలోని మొట్లగూడెం గ్రామపంచాయతి, చింతలపాడులో (పోలేపొంగు వంశీ,స్నేహ,ల వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.వధూవరుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో జరిగిన ఈశుభకార్యానికి బంధుమిత్రులు,గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. వేద మంత్రోచ్చారణల మధ్య,మంగళ వాయిద్యాల మోతతో శాస్త్రోక్తంగా వివాహ క్రతువు పూర్తి చేశారు. అనంతరం విచ్చేసిన అతిథులకు విందు ఏర్పాటు చేశారు.ఈ వేడుకలో మొట్లగూడెం గ్రామపంచాయతి సర్పంచ్ పొడుగు పెంటయ్య,ఉపసర్పంచ్ తాటి రామారావు,టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్,దూడ గణేష్, కనకం ఉపేందర్ మరియు స్థానిక పెద్దలు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు..



శివంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ) శివంపేట మండలంలోని చెంది(గ్రామానికి చెందిన పుల్లగుర్ల అంజిరెడ్డి సోదరుడు శ్యామల-రామకృష్ణారెడ్డి కూతురు అనుసరెడ్డి వివాహం గుమ్మడిదల గ్రామంలోని జిఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి ప్రముఖుల నాయకులు చిట్కుల్ మహిపాల్ రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,జంగం వెంకటేష్,నారాయణరావు,గడ్డమీద కృష్ణగౌని(శైలి ప్రవీణ్ గౌడ్,శేఖర్ యాదవ్ హాజరై నూతన వధువరులైన అనూష-సాయి కిరణ్ రెడ్డిలను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..



శివంపేట,ఏప్రిల్12(సూర్యరేఖ) కొంపల్లి ఫంక్షన్ హాల్ లో కొడిపల్లి"మాజీ ఎంపీపీ చిలుముల నరసింహారెడ్డి-పద్మ"కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్సీ,ఎస్టీ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్,మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,గొల్లపల్లి పెద్ద నరసయ్య కాంగ్రెస్ నాయకులు,తదితరులు పెద్దలు పాల్గొన్నారు

## నర్సాపూర్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం..




నర్సాపూర్,ఏప్రిల్ 12(సూర్యరేఖ) నర్సాపూర్ చౌరస్తాలో శ్రీనివాస్ థియేటర్ పక్కన వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ తాగునీటి సదుపాయం కల్పించినట్లు ఆమె తెలిపారు.ప్రతి ఏటా ఈ స్థలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# మాకుల వేంకటేశ్వరస్వామి పారువేట (జాతర)ను విజయవంతం చేయాలి..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి**

**ఆలయ పరిసరాల్లో బోరు పంపుల మరమ్మత్తులు, కొనసాగుతున్న పారిశుధ్య పనుల పరిశీలన**





మరిపెడ,ఏప్రిల్12(సూర్యరేఖ) మహిమాన్విత మాకుల శ్రీవెంకటేశ్వరస్వామి జాతర, పారువేటను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ శివారులోని మాకుల వేంకటేశ్వరస్వామి జాతర సందర్భంగా ఆలయ సమీపంలోని బోరు పంపులకు చేపట్టిన మరమ్మత్తు పనులను,ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈనెల 15న జరుగనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,భక్తులు తరలివచ్చి, మొక్కులు చెల్లించి స్వామి వారి దీవెనలు పొందాలని ఆయన

## సురక్ష హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..














నస్పూర్,ఏప్రిల్12(సూర్యరేఖ) నస్పూర్‌లో సురక్ష హాస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ ధర్ని మధుకర్ శిబిరాన్ని ప్రారంభించగా,ప్రారంభం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.సిసిసి కార్నర్ వద్ద అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న సురక్ష హాస్పిటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 200మంది పేషెంట్లు పాల్గొని బీపీ,షుగర్,ఈసీజీ, టూ-డిఎకో వంటి పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు.ఈ సందర్భంగా సురక్ష హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సాయిరాం మాట్లాడుతూ...సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మంచిర్యాల గౌతమి,హైదరాబాద్ మలక్పేట్‌లోని యశోద హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరవేయడం తమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.శిబిరంలో యశోద హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వీరారెడ్డి,డాక్టర్ అమీర,డాక్టర్ అభిరామ్ తదితరులు పాల్గొని పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి రీజియన్ చైర్‌పర్సన్ పుష్కమల్ల రాజేంద్రప్రసాద్‌తో పాటు క్లబ్ సభ్యులు కూడా సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన వారికి నిపుణుల సలహాలు ఇవ్వడం శిబిరానికి హాజరైన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు పెరగనున్న వేసవి తీవ్రత

**అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న సివిల్ రక్షణ విభాగం**

నారాయణపేట,ఏప్రిల్12సూర్యరేఖ): వేసవి కాలం నేపథ్యంలో రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత తీవ్ర మరింత పెరగనుందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సివిల్ రక్షణ విభాగం అధికారులు సూచిస్తున్నారు.ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదని అధికారులు తెలుపుతున్నారు.ఈ మేరకు సంబంధిత అధికారులు మాట్లాడుతూ..ఎందుకంటే ఉష్ణోగ్రత 45ళీ నుంచి 55ళీ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.ఈ సమయంలో భూమి మీద నేరుగా 70 % అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయన్నారు.ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచాలన్నారు.మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని,అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉందన్నారు.జాగ్రత్తగా ఉండాలని,ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయాలన్నారు.పెరుగు,మజ్జిగ,నిమ్మ పండు,రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47ళీ నుంచి 55ళీ వరకు పెరుగుతాయని,కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉందని,కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు.కార్లలో ఉంచకూడని వస్తువులుగా గ్యాస్ పదార్థాలు,లైటర్లు,కార్బోనేటెడ్ పానీయాలు,సుగంధ ద్రవ్యాలు,బ్యాటరీలు,గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచాలని,కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపవద్దని,సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపాలని,ఉదయం ఈ సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించాలన్నారు.ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపవద్దన్నారు.తేళ్లు,పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చని,కాబట్టి జాగ్రత్తగా ఉండాలని,ఎక్కువగా నీరు,ద్రవాలు తాగాలని,గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దని,విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దని,అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించాలన్నారు.ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలని,బయట ఉష్ణోగ్రత 45--47ళీ ఉన్నప్పుడు,ఇంట్లో ఏసీని 24--25ళీ వద్ద ఉంచాలని,ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని తప్పించాలన్నారు.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ వివరించి అవగాహన కల్పించాలన్నారు.

## రైల్వే అలైన్ మెంట్ మార్చాలి..

**మరిపెడ మండలానికి తప్పకుండా రైల్వే లైన్ వచ్చేలా కృషి చేయాలి..**

**బీజేపీ మరిపెడ మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్**



**మరిపెడ,ఏప్రిల్12(సూర్యరేఖ)** రైల్వే అలైన్ మెంట్ మార్చాలని బీజేపీ మరిపెడ మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డోర్నకల్,వెన్నారం,మరిపెడ మీదుగా మోతె సూర్యాపేట కోదాడ గద్వాల వరకు రైల్వే అలైన్ మెంట్ మార్చాలని కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు.తప్పకుండా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవై, రైల్వే జిఎంను అధికారులకు ప్రపోజల్ పంపించి మరిపెడ మండలానికి తప్పకుండా రైల్వే లైన్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గంగాధర్ తెలిపారు.

## కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ నాయకులు..





రాజేంద్రనగర్,ఏప్రిల్12(సూర్యరేఖ) భారత రైతులను నష్టం వాటిల్లే విధంగా మోడీ సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలు సరైనవి కావని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సంతోష్ గౌడ్,లు అన్నారు.ఈ మేరకు జాతీయ యూత్ కాంగ్రెస్ భారత్-యూఎస్ ట్రేడ్ డీల్ కు వ్యతిరేకంగా నాల్గవ రోజు నిరసన తెలిపారు.రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి చేపట్టిన కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్షలో భాగంగా ఆకుల చంద్రశేఖర్,గౌని సంతోష్ గౌడ్,నాగేష్ నాయక్ ఫ్లాగ్ హోస్టింగ్ చేశారు.అనంతరం దీక్షలో కూర్చున్న వారు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సంతోష్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుర్రం శ్యాంచరణ్ రెడ్డి,జాతీయ స్పోక్స్ పర్సన్ రాని రాథోడ్,సోషల్ మీడియా డిస్టిక్ కో ఆర్డినేటర్ సంతోష్,విష్ణు, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు శివ,రాజేంద్రనగర్ ఉపాధ్యక్షులు చందుయాదవ్,కిరణ్,శ్రీనివాస్, భరత్, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద మినీ స్టేడియం అభివృద్ధికి కృషి సమీండ్ల వాణి

**జగిత్యాల :** శారీరక దృఢత్వానికి వాకింగ్ వంటి అలవాట్లు ఎంతో ఉపయోగకరమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన డెయిలీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ వ్యాయామం

# ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డులు అందుకోవాలి..





సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషనర్ సభ్యుల పుస్తకాలు నర్సింగ్ రావు,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్12(సూర్యరేఖ)** భవన నిర్మాణ రంగంలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పకుండా గుర్తింపు కార్డును పొందాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషనర్ సభ్యుల పుస్తకాలు నర్సింగ్ రావు,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి,లు ఓంచారు.ఏఐటియుసి,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో లేబర్ కార్డులు,ఈ శ్రమ కార్డుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ...భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని,భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని అన్నారు.భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు.భవన నిర్మాణం కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో రాజేంద్రనగర్ లేబర్ అడ్డ,హైదర్ గూడ లేబర్ అడ్డ,చింతల్ మెట్ లేబర్ అడ్డ,బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ మరియు బిఓసి తరఫున 100మందికి లేబర్ కార్డులు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె.విజయ ఆనంద్ గౌడ్,మండల కౌన్సిల్ సభ్యులు కృష్ణ,గంగారావు,మధు,నరసింహ,భవన నిర్మాణ కార్మికులు,అఖిల భారత యువజన సమైక్య,ఏఐవైఎఫ్ మండల నాయకుడు ఎంఎన్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు





రాజేంద్రనగర్,ఏప్రిల్12(సూర్యరేఖ) రాష్ట్ర విద్యాశాఖ వెలువరించిన ఇంటర్ ఫలితాల్లో రాజేంద్రనగర్ శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు.రాష్ట్ర స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి ఔరా అనిపించారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది వెలువరించిన ఫలితాల్లో మరోసారి తమ ప్రతిభను నిరూపించారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వెయ్యికి గాను 996మార్కులతో అక్కెం రాగిణి,బైపీసీ విభాగంలో 995 మార్కులతో కే.భావనేశ్వరి,మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను 468మార్కులతో పవిత్ర స్వైన్,బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 435 మార్కులతో బొల్లి సహస్ర సత్తాచాటారు.ఈ మేరకు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాస్ గౌడ్,డైరెక్టర్ సి.శ్రీనివాస్ చారి,లు మాట్లాడుతూ...ఈ గొప్ప విజయం కాలేజ్ నాణ్యమైన బోధన,క్రమశిక్షణ,అనుభవజ్ఞులైన అధ్యాపకుల కృషికి నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.అనుభవజ్ఞులైన,నిబద్ధత కలిగిన అధ్యాపకులు,ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ,మార్గదర్శకం,క్రమశిక్షణతో కూడిన,పోటీ భావన కలిగిన విద్యా వాతావరణం,సమగ్ర అకాడమిక్ ప్రణాళిక,క్రమబద్ధమైన శిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని పలువురు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా కాలేజ్ యాజమాన్యం,అధ్యాపకులు,తల్లిదండ్రులు,విద్యార్థులను అభినందించారు.

# యతిన్ ట్రస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు..

ట్రస్ట్ చైర్మన్ అండ్ ఫౌండర్ మెగావత్ రవి

వెల్దుర్తి,ఏప్రిల్12(సూర్యరేఖ) వెల్దుర్తి మండలంలోని నెల్లూరు గ్రామ పంచాయతీ పరిధి పెద్దాపూర్ గ్రామంలో యతిన్ ట్రస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఏవైతే శిబిరానికి వెల్దుర్తి మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ పెద్ద ఎత్తున వచ్చి యతిన్ ట్రస్ట్ సేవలు పొందారు.ఈ వైద్య శిబిరంలో అనుభవిజ్ఞులైన డాక్టర్లతో రోగులకు ఉచిత పరీక్షలు,మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యతిన్ ట్రస్ట్ చైర్మన్ మెగావత్ రవి మాట్లాడుతూ... గ్రామాలలో ఉండే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని,దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యతిన్ ట్రస్ట్ సభ్యులు క్రాంతి,రాజు,ప్రసాద్ సుధాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గొట్టె గోపాల కృష్ణయాదవ్





**రాజేంద్రనగర్,ఏప్రిల్12(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంఛన లేకుండా పని చేయడం జరుగుతుందని తెలంగాణ యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా నూతన ప్రధానకార్యదర్శి గొట్టె గోపాల కృష్ణయాదవ్ అన్నారు.గొట్టె గోపాల కృష్ణయాదవ్ ను జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గొట్టె గోపాల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,రాహుల్ గాంధీ ఆశయాలు,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం ప్రజలకు చేరువై పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే తన ధ్యేయమని తెలిపారు.తన కృషిని,యువజన కాంగ్రెస్ కు చేసిన సేవలను గుర్తించి నియామకం చేసినందుకు యువజన కాంగ్రెస్ అధిష్టానంకు కృతజ్ఞతలు తెలిపారు.

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు..

క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు రాష్ట్రానికే ఆదర్శం..
కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసహనం పెరిగింది..
క్యాతన్ పల్లి పాలకవర్గ కమిటీ సన్మాన సభలో కేటీఆర్ వ్యాఖ్యలు..





**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసహనం పెరిగిందని,మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గ కమిటీ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై,క్యాతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి...

# అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బైక్ ర్యాలీ, చిత్ర ప్రదర్శన

**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మందమర్రి అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ,చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు వేదిక నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు,డాక్టర్ గోవర్ధన్,ఎండి ఇసాక్,చందర్, బి. శంకర్,లు మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయుడు భారతదేశంలో జన్మించడం దేశ ప్రగతి,ప్రజల సంక్షేమానికి కీలకమైందని పేర్కొన్నారు.రాజ్యాంగ రచన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అంబేద్కర్ లేకపోతే దేశానికి రాజ్యాంగమే ఉండేది కాదని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించి వాటి అమలుకు కృషి చేసిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న ప్రతి ఒక్కరూ ఆయన జయంతి వేడుకలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.అలాగే రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం 4గంటలకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీ రాష్ట్రీయ రహదారి జయశంకర్ చౌరస్తా నుంచి ప్రారంభమై కోల్ బెల్ట్ రోడ్డు మీదుగా పలు కాలనీలు చుట్టి మార్కెట్ ప్రాంతానికి చేరుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద ముగుస్తుందని చెప్పారు.అనంతరం రాత్రి 7గంటలకు పట్టణంలోని ప్రధాన మార్కెట్ సెంటర్‌లో అంబేద్కర్ చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.అంబేద్కర్ ఇచ్చిన"బోధించు,సమీకరించు,పోరాడు"అనే నినాదంతో సంఘటిత శక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జే.పోషం,కనకం రవీందర్,దాసరి నరసింహ,పాత వీరస్వామి,దుర్గం రాంబాబు,తుంగపిండి శ్రీనివాస్,అనిల్, డాక్టర్ శ్రీనివాస్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.







# అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బైక్ ర్యాలీ, చిత్ర ప్రదర్శన

**మందమర్రి,ఏప్రిల్12(సూర్యరేఖ)** ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మందమర్రి అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ,చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు వేదిక నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు,డాక్టర్ గోవర్ధన్,ఎండి ఇసాక్,చందర్, బి. శంకర్,లు మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయుడు భారతదేశంలో జన్మించడం దేశ ప్రగతి,ప్రజల సంక్షేమానికి కీలకమైందని పేర్కొన్నారు.రాజ్యాంగ రచన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అంబేద్కర్ లేకపోతే దేశానికి రాజ్యాంగమే ఉండేది కాదని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించి వాటి అమలుకు కృషి చేసిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న ప్రతి ఒక్కరూ ఆయన జయంతి వేడుకలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.అలాగే రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం 4గంటలకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీ రాష్ట్రీయ రహదారి జయశంకర్ చౌరస్తా నుంచి ప్రారంభమై కోల్ బెల్ట్ రోడ్డు మీదుగా పలు కాలనీలు చుట్టి మార్కెట్ ప్రాంతానికి చేరుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద ముగుస్తుందని చెప్పారు.అనంతరం రాత్రి 7గంటలకు పట్టణంలోని ప్రధాన మార్కెట్ సెంటర్‌లో అంబేద్కర్ చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.అంబేద్కర్ ఇచ్చిన"బోధించు,సమీకరించు,పోరాడు"అనే నినాదంతో సంఘటిత శక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జే.పోషం,కనకం రవీందర్,దాసరి నరసింహ,పాత వీరస్వామి,దుర్గం రాంబాబు,తుంగపిండి శ్రీనివాస్,అనిల్, డాక్టర్ శ్రీనివాస్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవు

మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ణవీజు)కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 120 మంది విద్యార్థులకు ఒకే టాయిలెట్ ఉండటం దురదృష్టకరమని అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల నుంచి అదనపు మెస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. వారం రోజుల్లోనే కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వం, అధికారులకు గడువు విధించారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం వాటిలో సరైన సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. విద్యార్థులు మంచి శిక్షణ పొందితే భవిష్యత్తులో సమాజానికి మెరుగైన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మెదక్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మామిళ్ల ఆంజనేయులు. న్యాయవాది జీవన్ రావు, పట్టణ , కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్, నాయకులు లింగా రెడ్డి, సురేందర్ గౌడ్,కిష్ట గౌడ్, మాయ మల్లేశం , ఆర్కే శ్రీనివాస్, సంతోష్, సాయి కుమార్, నవీన్, బాలరాజు, శ్రీలత వెంకట్ ,కిరణ్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

## టీజీఎంఎస్ లో ఇంటర్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ




**మరిపెడ,ఏప్రిల్12సూర్యరేఖ):**మహబూబాబాద్ జిల్లా మరిపెడలోని తెలంగాణ మోడల్ పాఠశాల ఇంటర్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.వివిధ విభాగాల్లో విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారు.ఎంపీసీ విభాగంలో ఏ.అజయ్ కుమార్ 1000 మార్కులకు 972 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు.బైపిసి విభాగంలో బి.అఖిల 1000 కు 900 మార్కులు సాధించింది.సీఈసీ విభాగంలో బి.హరీష్ కుమార్ 1000కు 918 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు.మొదటి సంవత్సరం ఫలితాల్లో షేక్ సమీర సీఈసీలో 500కు 451 మార్కులు సాధించింది.లూనావత్ శ్రీశాంత్ బయాలజీ విభాగంలో 401 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందాడు.ఐఎంపీసీ విభాగంలో ఏ.మనిదీప్ 440కు 405 మార్కులు సాధించాడు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ అఖ్తరుజ్జమాన్,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.విద్యార్థుల కృషి,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## మార్గమధ్యంలో మిస్సైన బీఎస్సీ నర్సింగ్ ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికేట్--యువతి ఆందోళన

**కారేపల్లి,ఏప్రిల్ 12(సూర్యరేఖ)** కారేపల్లి మండలం గుట్టకింద గుంపు గ్రామానికి చెందిన ఉండం దివ్య (తండ్రి నరసింహారావు)కు సంబంధించిన బీఎస్సీ నర్సింగ్ ఒరిజినల్ డిగ్రీ (ఓడి) సర్‌ఈనెల 11వ తేదీ శనివారం మార్గమధ్యంలో మిస్సైనట్లు తెలిసింది.ఉద్యోగ సంబంధిత పనుల నిమిత్తం ప్రయాణిస్తున్న సమయంలో సర్టిఫికేట్ ఎక్కడో జారిపోవడంతో ఆమె ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సర్టిఫికేట్ తన భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్న దివ్య,దానిని ఎవరైనా కనుగొంటే దయచేసి తిరిగి అందజేయాలని ప్రజలను కోరుతున్నారు.పత్రిక ప్రకటన ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ,అవసరమైన అధికారిక ప్రక్రియలకు ఇది ఉపయుక్తమవుతుందని ఆమె తెలిపారు.

సర్టిఫికేట్ దొరికిన వారు దయచేసి ఈ ఫోన్ 9573671085 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## పుస్తె మెట్టెలు సమర్పించిన పిల్లి మంగ నాగరాజు దంపతులు



**ఉప్పల్,ఏప్రిల్12సూర్యరేఖ):** ఉప్పల్ ప్రాంతంలో జరిగిన ఓ వివాహ వేడుకకు ముందు పుస్తె మెట్టెలు సమర్పించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని పిల్లి మంగ నాగరాజు దంపతులు తెలిపారు.వివాహ వేడుకలో సంప్రదాయబద్ధంగా వధూవరులు పెద్దల ఆశీర్వాదాల నడుమ పుస్తె మెట్టెలు వేయించుకోవడం జరిగింది.ఈ పవిత్ర ఆచారం దాంపత్య జీవితానికి శుభారంభ సూచికగా భావించబడుతుంది.పుస్తెమెట్టెలు వేయడం ద్వారా కొత్త జంట జీవితంలో ఆనందం,ఐక్యత,సుఖశాంతులు నిండాలని అందరూ ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు,బంధువులు హర్షాతిరేకాలతో నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు.ఈ శుభ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగి అందరి హృదయాల్లో మధుర జ్ఞాపకంగా నిలిచింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,